www.vaarthavedhikasurya.com
RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

యాదాద్రి భువనగిరి: యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట టౌన్, యాదగిరిగుట్ట రూరల్, బొమ్మలరామారం, గుండాల, అడ్డగూడూరు, ఆలేరు, భువనగిరి, భువనగిరి రూరల్, బీబీనగర్, తిరుమలగిరి, స్వర్ణగిరి దేవాలయం, రాజాపేట మండలాల విలేకర్లు కావలెను.

నల్లగొండ : చిట్యాల, నార్కట్‌పల్లి, కనగల్, తిప్పర్తి, మిర్యాలగూడ, మిర్యాలగూడ రూరల్, మాల్, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపోడు, కోదాడ, సూర్యాపేట, నకిరేకల్, కట్టంగూర్, హుజూర్‌నగర్, మఠంపల్లి, త్రిపురారం, చందంపేట, దిండి మండలాలలో రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

యాదాద్రి భువనగిరి | గురువారం 17, జులై 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 274 | పేజీలు: 08 | వెల: 5/



## తెలుగు రాష్ట్రాల జలవివాదాలకు చెక్!

- ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు అంగీకారం
- సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఇరు రాష్ట్రాల సీఎంల భేటీ
- ఇచ్చిపుచుకునే వాతవరణంలో చర్చలు : మంత్రి నిమ్మల

న్యూఢిల్లీ,జూలై16(వార్త వేదిక సూర్య): తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి అడుగు పడింది. చర్చల ద్వారా పరిష్కరించుకోవడంతో పాటు కమిటీ ఏర్పాటు చేసి ముందుకు సాగాలని నిర్ణయించారు.
కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వరంలో జరిగిన భేటీ సుహృద్భావ వాతావరణంలో జరిగింది.. జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన



ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజర య్యారు.. గోదావరి, కృష్ణా జలాల వినియోగం, ప్రాజెక్టుల నిర్మాణాలపై చర్చ సాగింది.. గంటన్నరపాటు సాగిన ఈ భేటీ ముగిసిన తర్వాత ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. సమావేశంలో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.. ఇచ్చిపుచ్చుకునే వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిపారు మంత్రి నిమ్మల.. తెలుగు ప్రజలంతా ఒక్కటే అనే స్ఫూర్తితో ఈ రోజు చర్చలు జరిగాయి.

మిగతా 2లో..

## బనకచర్లపై భేటీలో చర్చకు రాలేదు

- అపెక్స్ కమిటీ కాదు కనక ప్రస్తావించలే
- కృష్ణా, గోదావరి జలాలపై ఉన్నతస్థాయి కమిటీ
- టెలిమెట్రీల ఏర్పాటుకు ఇరు రాష్ట్రాలు అంగీకరాం
- సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ,జూలై16(వార్త వేదిక సూర్య): తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల అంశంలో ఉన్న సమస్యలపై చర్చించడానికి అధికారులు, ఇంజినీర్లతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ నివేదిక మేరకు తదుపరి చర్యలు ఉంటా యన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర జలశక్తిశాఖ నిర్వహించిన సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఏపీ ప్రభుత్వం నుంచి గోదావరిబనకచర్ల ప్రాజెక్టు కడతామన్న ప్రతిపాదన చర్చకు రాలేదని

మిగతా 2లో..

## త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్

- ఎంపిటిసి,జడ్పీటీసీ స్థానాల ఖరారు
- రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు
- 566 ఎంపీపీ, జడ్పీటీసీ, 5,773 ఎంపీటీసీ స్థానాలు

హైదరాబాద్,జూలై16(వార్త వేదిక సూర్య): త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో ప్రభుత్వం జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ స్థానా లను ఖరారు చేస్తూ ప్రకటన చేసింది .జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను తెలంగాణ ప్రభుత్వం ఖరారు చేసింది. రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు, 566 ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు.. 5,773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు తెలిపింది. 12,778 గ్రామ పంచాయతీలు, 1.12 లక్షల వార్డులు ఉన్నట్లు పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం పంచాయతీ రాజ్ శాఖ సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పరిషత్ టెరిటోరియల్ కాన్‌స్టిట్యూఎన్సీలు, మండల పరిషత్ టెరిటోరియల్ కాన్‌స్టిట్యూన్సీ స్థానాల సంఖ్యను ఖరారు చేసింది. మొత్తం 566 జడ్పీటీసీ, మండల ప్రజా పరిషత్ స్థానాలు, అలాగే 5,773 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం రాష్ట్రంలో స్థానిక




సంస్థల ఎన్నికలకు మార్గం సుగమం చేసిందని చెప్పవచ్చు. ఈ స్థానాలు ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఉన్నాయి. అయితే, ఈసారి జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల సంఖ్య 539 నుంచి 566కి పెరిగింది. ఇది 31 జిల్లా పరిషత్‌లలో నిర్వహించబడుతుంది.

మిగతా 2లో..

## పదేళ్ల దోపిడీపై ప్రజల్లో ప్రస్తావించు

- అవినీతి సొమ్ము గురించి మాట్లాడు
- కాళేశ్వరం అవినీతిపై చర్చించు
- సిఎం రేవంత్‌పై విమర్శలు చేసే అధికారం నీకెక్కడిది
- కెటిఆర్ వ్యాఖ్యలపై ఎంపి కిరణ్ కుమార్ రెడ్డి ఫైర్



న్యూఢిల్లీ,జూలై16(వార్త వేదిక సూర్య): విమర్శలు చేసే ముందు పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, కాళేశ్వరం దుర్వినియోగంపై సమాధానం చెప్పాలని కెటిఆర్‌కు కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్రెడ్డి సవాల్ చేశారు. పదేళ్లపాటు అడ్డంగా రాష్ట్రాన్ని దోచుకుని, వాటిని కప్పిపుచ్చు కునేందుకు సిఎం రేవంత్‌పై బురద జల్లుతున్నారని మండిపడ్డారు. అసలు పదేళ్లు అధికారంలో ఉండి, కృష్ణా, గోదావరి నదులపై ఒక్క ప్రాజెక్టుకు

మిగతా 2లో..



## కాళేశ్వరంలో అవినీతి జలగలు

- ఎసిబి దాడులతో పట్టుబడుతున్న అధికారులు
- అవినీతిపై దృష్టి సారించిన ఇడి



హైదరాబాద్,జూలై16(వార్త వేదిక సూర్య): కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో క్రమ క్రమంగా అవినీతి అధికారుల దోపిడీ వెలుగులోకి వస్తోంది. ఎసిబి దాడులతో ఒక్కొక్కరి బాగోతం బయట పడుతోంది. అక్రమంగా

మిగతా 2లో..

## 25వేల మంది బిసిలకు పదవులు దక్కే వరకు పోరాటం

- రాజకీయ అవకాశం దక్కని కులాలకు పదవులు
- 42శాతం రిజర్వేషన్లలో ఆయా కులాలకు పెద్దపీట
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,జూలై16(వార్త వేదిక సూర్య): 25వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అయ్యే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. 25వేల పదవుల్లో సగం మంది మన ఆడబిడ్డలకే అవకాశం దక్కుతుందని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ఇప్పటివరకు రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. బుధవారం తన నివాసంలో యూపీఎఫ్ నాయకులు, 72కులాల ప్రతినిధులతో ఎమ్మెల్సీ కవిత సమావేశం అయ్యారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. సర్పంచులు, ఎంపీపీలుగా ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో ఉన్నాయని ఆమె గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం ఎంత ముఖ్యమో.. రాజకీయ అవకాశాలు దక్కని వారికి పదవులు దక్కేలా సబ్ కోటా ఇవ్వడమూ అంతే ముఖ్యమని ఆమె



అభిప్రాయపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని అన్నారు. అది కేంద్రం పరిధిలో ఉంటుందని, రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచుతూ కేబినెట్ చేసిన సవరణ తీర్మానం గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉందని వ్యాఖ్యానించారు. గవర్నర్ కేబినెట్ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసి గెజిట్ జారీ

మిగతా 2లో..

## కార్మిక సంఘం నుంచి కవితకు ఉద్వాసన

- టిజిబిజికెఎస్ ఇంచార్జ్‌గా మాజీ మంత్రి కొప్పుల
- కెటిఆర్‌తో సమావేశమైన సంఘం నేతలు
- బిఆర్ఎస్‌కు అనుబంధంగానే కార్మిక సంఘం

హైదరాబాద్,జూలై16(వార్త వేదిక సూర్య): బిఆర్ఎస్ అనుబంధ సింగరేణి కార్మిక సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టిజిబిజికెఎస్ నుంచి ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితను తొలగిస్తూ పార్టీ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు టిజిబిజికెఎస్ వ్యవహారాల ఇంచార్జ్‌గా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు టిజిబిజికెఎస్‌ను కల్వకుంట్ల కవిత గౌరవ అధ్యక్షురాలిగా ఉన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం కెటిఆర్‌తో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం బిఆర్ఎస్ పార్టీకి



అనుబంధంగా అనేక కార్యక్రమాలను చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ దిశగా సింగరేణి ప్రాంతంలో ఉన్న పార్టీ ఎంఎల్ఎలు, ఇంఛార్జీలు, మాజీ మంత్రులతో సమన్వయం చేసుకోవాలని కెటిఆర్ దిశానిర్ధేశర చేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కోసం పార్టీ తరపున ఇంచార్జ్‌గా ఇకపై బొగ్గు గని కార్మిక సంఘం వ్యవస్థాపక సభ్యులు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యవహరిస్తారని ప్రకటించారు. కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యకలాపాలను పార్టీ తరపున ముందుకు తీసుకుపోవాలని, సింగరేణి సమస్యలపై మరింత పెద్దఎత్తున పోరాటం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు

మిగతా 2లో..

## మహిళలకు స్వయం ఉపాధి పథకాలు

- కోటిమందిని కోటీశ్వరులు చేసే బాధ్యత
- పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటుకు కృషి
- ఇందిరాశక్తి సంబరాల సభలో మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క



పెద్దపల్లి,జూలై16(వార్త వేదిక సూర్య): మహిళలకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టా మని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయాలన్న సంక ల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉండేలా కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. పెద్దపల్లిలో ఏర్పాటుచేసిన ఇందిరాశక్తి సంబరాల సభకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, ఎమ్మెల్యే విజయరమణరావుతో కలిసి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పెద్దపల్లి జిల్లాలో మహిళా సంఘాల నుంచి 9 బస్సులను ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. గతంలో కొందరు పెద్దమనుషుల నుంచే ఆర్టీసీ బస్సులు అద్దెకు తీసు కునేవారు. విద్యార్థుల యూనిఫాంలు కుట్టే పనులను మహిళా సంఘాలకే అప్పగించాం. సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే అవకాశం కూడా మహిళలకే ఇచ్చాం. పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటు చేస్తాం. మాజీ సీఎం కేసీఆర్ ఆంధ్ర ప్రాంతానికి నీళ్లు ఇవ్వడం గురించి మాత్రమే ఆలోచించారు. రాష్ట్ర జలహక్కుల విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ మేం రాజీపడేది లేదని శ్రీధర్‌బాబు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఆడబిడ్డలు ఆశీర్వదిస్తేనే ఇల్లు అయినా, ప్రభుత్వం అయినా చల్లగా ఉంటుందన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. ఏ వ్యాపారమైన మహిళలకే ఇవ్వాలని మంత్రి సీతక్క చెప్పారు. ఇల్లు ఇచ్చినా, రేషన్ కార్డు ఇచ్చినా మహిళల పేరు మీదే ఇవ్వాలంటున్నారు.

మిగతా 2లో..



## నిధులు రాహుల్‌కు.. నీళ్లు బాబుకు

- బూడిద తెలంగాణ ప్రజలకు
- ఎక్స్ వేదికగా కెటిఆర్ వ్యంగ్య విమర్శలు

హైదరాబాద్,జూలై16(వార్త వేదిక సూర్య): న్యూఢిల్లీలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా బుధవారం స్పందించారు. ముసుగు వీడింది, నిజం తేటతెల్లమయ్యిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 48వ ఢిల్లీ పర్యటన గుట్టు రట్టయ్యిందని వ్యంగ్యంగా పేర్కొన్నారు. నిధులు రాహుల్ గాంధీకి, నీళ్లు చంద్రబాబుకి అన్నారు. తెలంగాణా వ్యతిరేకిని ముఖ్యమంత్రిగా గెలిపించినందుకు.. బూడిద తెలంగాణ ప్రజలకి! అని తెలిపారు. బనకచర్ల గురించి చర్చే రాలేదని బుకాయించి.... గురుదక్షిణగా గోదావరి జలాలను అప్పచెప్పడం కోసమా నువ్వు గద్దెనెక్కింది? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు.

మిగతా 2లో..

## తెలంగాణకు అన్యాయం చేయడానికి బనకచర్ల ప్రాజెక్టు

- నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధికి బలమైన ఉద్యమాలు
- నల్లగొండ జిల్లాలో పెండింగ్ సాగు నీటి ప్రాజెక్టులు
- నిర్ణీత కాలవ్యవధిలోనే పూర్తిచేయాలి
- దివిస్ లాంటి పార్మా కంపెనీలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు
- అయిల్ పామ్ ఫ్యాక్టరీ నెలకొల్పాలి
- సిపిఐ నూతన జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

నల్లగొండ, జూలై 16(వార్తా వేదిక సూర్య): నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పేర్కొన్నారు. బుధవారం సిపిఐ నల్లగొండ జిల్లా కార్యాలయం ముక్దూం భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మహాసభ వివరాలు వెల్లడించారు. సిపిఐ నల్లగొండ జిల్లా 23వ మహాసభ దేవరకొండ పట్టణంలో ఈనెల 15వ తేదీ మంగళవారం విజయ వంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. మహాసభలో జిల్లా కార్యదర్శిగా నెల్లికంటి సత్యం,




సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్‌లతోపాటు 45మంది కౌన్సిల్ సభ్యులు, 13మంది కార్యవర్గ సభ్యులను ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. నల్లగొండ జిల్లాలోని పెండింగ్ సాగునిటీ ప్రాజెక్టు లను పూర్తి చేయడానికి నిర్ణీత కాలవ్యవధిని ప్రక టించి అందుకు సరిపడా అధిక నిధులు కేటా యించి యుద్ధప్రాతిపదికన

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# తెలంగాణకు అన్యాయం చేయడానికి బనకచర్ల ప్రాజెక్టు

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాని కోరారు. కరువు పీడిత ప్రాంతాలైన మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలను సస్యశ్యామలం చేయడం కోసం ఆనాడు కేసి ఆర్ డిండి ఎత్తిపోతల పథకానికి హడావుడిగా శంకుస్థాపన చేశారు తప్ప, ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించకుండా ప్రాజెక్టు డిపిఆర్ ఆమోదించ కుండా, ప్రాజెక్టుకు ఎక్కడినుండి నీరు తెస్తారో దానిపై స్పష్టత లేకుండా చేశారని ఆరోపించారు.

తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసి నీటిని తరలించుకు పోయేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బనకచర్ల ప్రాజెక్టును సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ కరువు పీడిత సమ స్యలతో అనేక ఇబ్బందులు పడ్డ ప్రజలకు ఇప్పుడు ఫార్మా కంపెనీల ద్వారా కాలుష్యంతో అనారోగ్యలాకు గురై ప్రాణాలను ప్రసంగా పెడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మునుగోడు ప్రాంతంలోని కిష్టాపురం గట్టుప్పల చిట్యాల మండలంలోని వెలిమినేడు, పిట్టంపల్లి ప్రాంతాలలో విచ్చలవిడిగా ఫార్మ కంపెనీ నెలకొల్పేం దుకు ప్రయత్నాలు సాగుతున్నాయని వాటిని తీవ్రంగా వ్యతిరేకిం చాలని ప్రజలకు పిలుపునిచ్చారు. చౌటుప్పల్ ప్రాంతంలోని దివిస్ ఇలాంటి కెమికల్ కంపెనీ ద్వారా వెలువడే కాలుష్యం తో ఆ ప్రాంతం ప్రజలు తీవ్రమైన అనారోగ్యాలకు గురవుతున్నారని ఆ ప్రాంతంలో ఎక్కడ బోర్ వేసిన కెమికల్ ఆయిల్ తో కూడిన రంగు మారిన కెమికల్ నీరే వస్తుందని పేర్కొన్నారు. అలాంటి దివిస్ కంపెనీకి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేపడతామ న్నారు. నల్గొండ జిల్లా వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నదని ప్రస్తుత పరిస్థితులలో రైతులు ఆయిల్ ఫామ్ పంటల సాగుకు మొగు చూపుతున్న నేపథ్యంలో ప్రభుత్వం జిల్లాలో ఆయిల్ ఫామ్ పరిశ్రమలను నెలకొల్పాన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థ ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు,ఎస్ సి వర్గీకరణ లాంటి అంశాలను సిపిఐ స్వాగతిస్తుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీల మీద చిత్తశుద్ధి ఉంటే వెంటనే తమిళనాడు రాష్ట్రం తరహాలో 42 శాతం రిజర్వేషన్ లను తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.

విలేకరుల సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి,లోడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, బొల్లురి నర్సింహా, గురిజ రామచంద్రం, నల్ల రాజు రామలింగయ్య,టి వెంకటేశ్వర్లు,ప్రజ్యానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురుమిద్ద శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి కె ఎస్ రెడ్డి లు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో అవినీతి జలగలు

(మొదటి పేజీ తరువాయి)

వందల కోట్లు దిగమింగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, ప్రపంచంలోనే అతిపెద్ద బహుళదశల లిఫ్ట్ ఇరిగేషన్ పథకంగా ప్రచారం పొందింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో అనేక అక్రమాలు, నాణ్యతా లోపాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. మెడిగడ్డ బ్యారేజీ వద్ద పియర్లు కుంగిపోవడం, నిర్మాణంలో లోపాలు, డిజైన్ లోపాలను నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, ఈ ప్రాజెక్టులో పనిచేసిన అధికారులపై అవినీతి ఆరోపణలు తీవ్రమయ్యాయి. ఈ విషయంపై జస్టిస్ పీసీ ఘోస్ కమిషన్ విచారణ జరుపుతోంది.

ఈడీ ఈ కేసులో నగదు లావాదేవీలపై దృష్టి సారించింది. ఈ క్రమంలో మాజీ ఇంజనీర్ఇన్‌చీఫ్ మురళీధర్ రావు ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. ఆయనపై అవినీతి ఆరోపణలు రావడంతో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంతో సహా 10 ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు నిర్వహించగా, దాదాపు 200 కోట్ల రూపాయల విలువైన ఆస్తులు గుర్తించారు. ఇందులో విల్లాలు, ఫ్లాట్‌లు, ఓపెన్ ఎలాట్‌లు, వాణిజ్య భవనాలు, బ్యాంక్ డిపాజిట్లు, బంగారం వంటివి ఉన్నాయి. ఈ క్రమంలో ఈ ప్రాజెక్టులో పనిచేసిన మరికొంత మంది ఇంజనీర్లపై కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఫోకస్ చేసింది. ప్రభుత్వ ధనాన్ని సొంత కంపెనీల్లో పెట్టుబడులుగా మళ్లించడం, విదేశాల్లో ఖరీదైన డెస్టినేషన్ వెడ్డింగ్‌లు నిర్వహించడం వంటి అక్రమాలపై ఈడీ విచారణను ముమ్మరం చేసింది.

ఈ సందర్భంగా, మాజీ ఇంజనీర్ఇన్‌చీఫ్ మురళీధర్ రావు, ఎక్స్‌క్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్, మాజీ ఇంజనీర్ఇన్‌చీఫ్ భూక్యా హరిరామ్ నాయక్ సహా పలువురిపై ఆరోపణలు ఉన్నాయి. ఈడీ దృష్టి ఇప్పుడు మురళీధర్ రావు కొడుకు అభిషేక్ రావు నడుపుతున్న కంపెనీలపై కూడా ఫోకస్ చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు సంబంధిత లావాదేవీల ద్వారా అక్రమంగా సంపాదించిన డబ్బును అభిషేక్ రావు కంపెనీల్లో పెట్టుబడులుగా మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ పెట్టుబడులపై ఈడీ విచారణను ముమ్మరం చేసింది. ఈ కేసులో ఏసీబీ గుర్తించిన ఆస్తులు, లావాదేవీల వివరాలను ఈడీ అధికారులు కోరనున్నారు. క్స్‌క్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్ కూడా కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు ప్యాకేజీలలో పనిచేశారు. ఆయన ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అరెస్టు చేసింది. 13 ప్రాంతాల్లో నిర్వహించిన సోదాల్లో 4500 చదరపు అడుగుల ఫ్లాట్, విల్లా, 19 రెసిడెన్షియల్ ఎలాట్‌లు, 16 ఎకరాల వ్యవసాయ భూమి, హోటల్ పెట్టుబడులు వంటి ఆస్తులు గుర్తించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, శ్రీధర్ తన కొడుకు పెళ్లి కోసం థాయ్‌లాండ్‌లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి డెస్టినేషన్ వెడ్డింగ్ నిర్వహించారు. ఈ ఖర్చులపై ఈడీ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ లావాదేవీల వెనుక ఉన్న ఆర్థిక వనరులను గుర్తించేందుకు విచారణ చేపడుతోంది. మాజీ ఇంజనీర్ఇన్‌చీఫ్ భూక్యా హరిరామ్ నాయక్ కూడా ఈ కేసులో ఆరోపణలను ఎదుర్కొంటున్నారు. ఏసీబీ ఏప్రిల్‌లో ఆయనను అరెస్టు చేసింది. 13 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించగా, విలాసవంతమైన విల్లాలు, భూములు, బంగారు ఆభరణాలు, బ్యాంక్ డిపాజిట్లు వంటి ఆస్తులు గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని, అక్రమ లావాదేవీల ద్వారా ఆస్తులు కూడబెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో మొదటిసారిగా ఈడీ నగదు లావాదేవీలపై దృష్టి సారించింది. ఈ ప్రాజెక్టు నిధులను అక్రమంగా సొంత కంపెనీల్లో, విదేశీ ఖర్చుల్లో పెట్టుబడులుగా మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈడీ, ఏసీబీ నుంచి మురళీధర్ రావు, నూనె శ్రీధర్, హరిరామ్ నాయక్‌లకు సంబంధించిన అవినీతి కేసు వివరాలను కోరనుంది. ఈ విచారణ ద్వారా, ప్రాజెక్టు నిధుల దుర్వినియోగం, బినామీ లావాదేవీలు, అక్రమ ఆస్తుల సముపార్జన వంటి అంశాలను లోతుగా పరిశీలించనుంది.

# పదేళ్ల దోపిడీపై ప్రజల్లో ప్రస్తావించు

(మొదటి పేజీ తరువాయి)

కూడా అనుమతులు తెచ్చుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్న కేటీఆర్, ఈ రోజు సీఎం రేవంత్ రెడ్డి నిబద్ధత గురించి నోరు విప్పడం సిగ్గుచేటని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేటీఆర్ పాలనలో కట్టినా, అది కూలిపోయింది. ఈ ప్రాజెక్టు పేరిట హరిరామ్, నూనె శ్రీధర్, మురళీధరరావు వంటి ఇంజనీర్లు వందల కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

ఏసీబీ లెక్కలు తేల్చే పనిలో ఉంటే, కేటీఆర్‌కు సమాధానం చెప్పే దమ్ము లేదు. తన రక్తాన్ని రంగరించి కాళేశ్వరం కట్టానని చెప్పే కేసీఆర్ ఫ్యామిలీ దోపిడీ ఎంతో తెలంగాణ ప్రజల ఊహకే వదిలేస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై కెటిఆర్ చేసిన వ్యాఖ్యలకు దీటుగా కాంగ్రెస్ ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా తనదైన శైలిలో గట్టి కౌంటర్ ఇచ్చారు. నేను పెడితే పెళ్లి, ఇంకెవరు పెట్టినా పిండాకూడే అన్నాడట వెనకటికి అంటూ కేటీఆర్‌పై విరుచుకుపడ్డారు. ఈ సన్నాసి పదేళ్ల పాలనలో ఏం సాధించాడని ఈ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిబద్ధతపై మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. కాళోజీ వంటి మహాకవి పేరు తీసుకునే అర్హత కేటీఆర్‌కు ఉందా? తన ఫాంహౌస్‌లు, ప్రగతి భవన్‌లు పది నెలల్లో కట్టుకుని కులికిన ఈ దుర్మార్గుడు, వరంగల్‌లో కాళోజీ కళాక్షేత్రాన్ని పదేళ్లు మొండి గోడలుగా వదిలేశాడు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాన్ని పూర్తి చేసింది. అయినా, కాళోజీ పేరు తీసుకోవడానికి కేటీఆర్‌కు సిగ్గు అనిపించడం లేదా అని కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ సెంటిమెంట్‌తో దోచుకుని, పార్టీ పేరు మార్చుకుని, ప్రజలను ఏమార్చిన కేటీఆర్‌కు ఈ రోజు తెలంగాణ భావోద్వేగాలు పట్టవా? అధికారం కోల్పోయిన కసితో, రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు మధ్య అనుమానాలు సృష్టించి, తెలంగాణ ప్రజల మెదళ్లలో విషం నింపాలని చూస్తున్నాడు. కానీ, ఈ కుట్రలు ఫలించవని ఎంపీ అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ హక్కుల కోసం దేవుడితోనైనా కొట్లాడతానని రేవంత్ రెడ్డి గారు చేసిన ప్రతిజ్ఞ తెలంగాణ ప్రజల గుండెలను తాకింది. కానీ, తెలంగాణ భవిత కోసం దేవుడితోనే కాదు, కల్వకుంట్ల దెయ్యాలతో సైతం పోరాడాల్సిన అవసరం ఉందని ఈసారి గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలు ఈ కేటీఆర్ లాంటి అవకాశవాదుల కుట్రలను ఎప్పటికీ సాగనివ్వరని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందన్నారు.

ఈ సన్నాసి కేటీఆర్‌కు చరిత్ర ఒక గుణపాఠం నేర్పిందని, తెలంగాణ ప్రజలను ఎవరూ మోసం చేయలేరని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# తెలుగు రాష్ట్రాల జలవివాదాలకు చెక్!

(మొదటి పేజీ తరువాయి)

మూడు అంశాలపై నిర్ణయాలు జరిగాయి.. రిజర్వాయర్ల ద్వారా బయటకు వెళ్లే నీటిని లెక్కలు వేసేందుకు టెలిమెట్రీ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు.. శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు ప్రజల ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. శ్రీశైలం ప్రాజెక్ట్ కు మరమ్మత్తులు సత్వరమే చేపట్టాలని నిర్ణయించారు.. గోదావరి నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం హైదరాబాద్ లో, కృష్ణా నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం అమరావతిలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు నిమ్మల రామానాయుడు.. ఇక, తెలంగాణ ప్రస్తావించిన పలు అంశాల్లో సాంకేతిక అంశాలు ఇమిడి ఉన్నాయి.. కాబట్టి, ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం నేతృత్వంలో ఇరు రాష్ట్రాలకు చెందిన సాంకేతిక నిపుణులు, పాలనాపరమైన అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. బనకచర్ల ప్రాజెక్ట్ తో పాటు, ఇతర అన్ని అంశాలను కూడా ఈ ప్రత్యేక కమిటీ పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటుంది. జాప్యం లేకుండా, వచ్చే సోమవారం కల్లా ఈ కమిటీ ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నిపుణులతో కమిటీ ఏర్పాటు చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు



వెల్లడించారు. ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నా రన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆ క్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలపై ఈ సందర్భంగా చర్చించామన్నారు. నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారని పేర్కొన్నారు. కృష్ణా నది బోర్డు అమరావతిలో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే గోదావరి బోర్డు తెలంగాణలో ఏర్పాటు చేసేలా నిర్ణయించామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మరమ్మతులు చేసేందుకు ఏపీ అంగీకరించిదన్నారు. అలాగే టెలిమెట్రీ ఏర్పాటుకు సైతం అంగీకరించామని మంత్రి నిమ్మల వివరించారు. తెలుగు రాష్ట్రాల జల వివాదాలపై సుమారు గంటన్నర పాటు ఈ సమావేశం జరిగింది. అయితే ఈ సమావేశంలో పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్ ఆవశ్యతను సీఎం చంద్రబాబు వివరించినట్లు తెలుస్తుంది. గోదావరి నుంచి సముద్రంలోకి ఏటా 2 వేల నుంచి 3 వేల టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తాయని తెలిపారు. ఈ నీటిని బనకచర్ల ద్వారా రాయలసీమకు మళ్లిస్తే ఆ ప్రాంతానికి లబ్ది చేకూరుతోందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోదాహరణగా ఈ భేటీలో వివరించారని సమాచారం.అలాగే అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను సైతం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆయన అందజేశారు. ఏ ఒక్క రాష్ట్రానికి ఇబ్బంది కలిగించకుండా.. సముద్రంలోకి వెళ్లే గోదావరి మిగులు జలాలను మాత్రమే వినియోగించుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేసినట్లు తెలుస్తుంది. ఇక తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ఎజెండాలోని 13 అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆ ప్రాజెక్ట్‌ల విషయంలో సీఎం చంద్రబాబు ఎటువంటి అభ్యంతరం తెలపలేదని తెలుస్తుంది.

# దసరా నాటికి ఉప్పల్ ఫ్లై ఓవర్ పూర్తి

## పనుల తీరును పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,జూలై16(వార్త వేదిక సూర్య): ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పేనులు శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



బుధవారం ప్రభుత్వం విఫ్ బీర్ల ఐలయ్య, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట భువనగిరి వరంగల్ జాతీయ రహదారిపై దాదాపు 8 సంవత్సరాల క్రితం ప్రారంభించిన పనులు ఆర్థిక వనరులు, ఇతర కారణాల వల్ల తీవ్ర జాప్యం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఈ పనులపై ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర మంత్రి నితిన్ గట్కారీతో సైతం చర్చలు జరిపి పనుల్లో వేగం పెంచామన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మొన్నటి వరకు పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ను సైతం మార్చి కొత్తవారికి పనులు అప్పగించామని కోమటిరెడ్డి వివరించారు. ప్రత్యేక శ్రద్ధతో పనుల్లో వేగాన్ని పెంచి పరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. నగరంలో పివి ఎక్స్‌ప్రెస్ హైవే తర్వాత అతిపెద్ద ఫ్లైఓవర్ గా పేరున్నదని స్పష్టం చేశారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి తెలియజేశారు. నిర్మాణ పనులు అర్ధంతరంగా



ఆపేయడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. గుంతల రోడ్డుపై అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని కారణాల వల్ల కారిడార్ పనులు పూర్తి కాలేదని, ఈ విషయంలో ఎవరినీ తప్పు పట్టాల్సిన అవసరం లేదన్నారు. తొలుత నిర్మాణ పనులు చేపట్టిన గాయత్రీ సంస్థ తప్పుకోవడంతో పనులను మరో సంస్థకు అప్పగించామన్నారు. త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి దసరా నాటికి అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు.

# త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీటీసీ స్థానాల సంఖ్య కూడా 5,817 నుంచి 5,773కి కొద్దిగా తగ్గింది.ఈ ఎన్నికలను ఆగస్టులో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు, సెప్టెంబరులో గ్రామ పంచాయతీలకు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 రిజర్వేషన్‌ను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడానికి తీసుకున్న చర్యగా చెప్పవచ్చు. ఈ రిజర్వేషన్ విధానం కింద గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మండల యూనిట్లుగా, ఎంపీపీలు, జడ్పీటీసీలు జిల్లా యూనిట్లుగా, జడ్పీ చైర్పర్సన్‌లు రాష్ట్ర యూనిట్‌గా పరిగణించబడతాయి. ప్రభుత్వం ఈ రిజర్వేషన్‌ను అమలు చేయడానికి ఒక ఆర్డినెన్స్ జారీ చేయనుంది. దీనిని రాష్ట్ర గవర్నర్‌కు పంపించారు. ఈ ఆర్డినెన్స్ చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉన్నందున, ప్రభుత్వం హైకోర్టు, సుప్రీంకోర్టులో కేవియట్‌లను దాఖలు చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ ఎన్నికలు రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు కీలక పోటీగా ఉంటాయి. ఈ ఎన్నికల ద్వారా కాంగ్రెస్ పార్టీ గ్రామీణ స్థాయిలో తమ పట్టును బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# కార్మిక సంఘం నుంచి కవితకు ఉద్వాసన

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాకా ప్రభుత్వంపై ప్రజాక్షేత్రంతో పాటు అనేక ఇతర రూపాల్లో ఒత్తిడి తీసుకురావాలని దిశానిర్దేశర చేవారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మికుల కోసం, సింగరేణి సంస్థ కోసం చేసిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా కార్మికుల్లోకి తీసుకుపోవాలని కెటిఆర్ సూచించారు. పది సంవత్సరాల కాలంలో సింగరేణితో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్న ఏకైక లక్ష్యంతో కెసిఆర్ పనిచేశారని తెలిపారు. కేవలం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణలను బిఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అడ్డగోలుగా అమలు చేయడానికి వీలుకాని హామీలు ఇచ్చిన తీరుగానే సింగరేణికి కూడా మోసం చేసిందని, ఈ అంశాలను కార్మికుల దృష్టికి తీసుకుపోవాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. సింగరేణి గనుల ప్రైవేటీకరణ కోసం బిజెపితో కలిసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలపై గళమెత్తాలని తెలిపారు. బొగ్గుగని కార్మిక సంఘానికి పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు సహకారం అందిస్తుందని వెల్లడించారు. కార్మికులకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. కార్మికుల కోసం పార్టీ లీగల్ సెల్ కూడా పూర్తిస్థాయి అండగా ఉంటుందని, ఏ కార్మికునికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసినా... చట్టబద్ధంగా ఎదుర్కొనేందుకు పార్టీ లీగల్ సెల్ సహకారం అందిస్తుందని తెలిపారు. త్వరలోనే సింగరేణి ప్రాంతంలో బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం ఉంటుందని కెటిఆర్ వెల్లడించారు.

# 25వేల మంది బిసిలకు పదవులు దక్కే వరకు పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని విజ్ఞప్తి చేశారు. గవర్నర్ ఆర్డినెన్స్ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం కేవియట్ వేయకుంటే ఎవరైనా కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లకు అడ్డు తగిలే ప్రమాదం ఉందన్నారు. ఆ అవకాశం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రిజర్వేషన్లను పెంచుతూ చట్ట సవరణ చేసే అధికారం కేంద్రం పరిధిలో ఉంటే.. ఉన్న రిజర్వేషన్లలో సబ్ కేటగరైజేషన్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే అని అన్నారు. రాజకీయ అవకాశాలు దక్కని కులాల నుంచి సర్పంచులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్ లు కావాలంటే సబ్ కేటగరైజేషన్ ఒక్కటే మార్గం అని చెప్పారు.

# నిధులు రాహుల్‌కు.. నీళ్లు బాబుకు

(మొదటి పేజీ తరువాయి)

జై తెలంగాణ అనడానికి ఉన్న సిగ్గు.... నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల హక్కులను చంద్రబాబుకి ధారపోయడానికి మాత్రం లేదా? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు. కోవర్టులు ఎవరో, తెలంగాణ కోసం కొట్లాడిన వారు ఎవరో...ఈ రోజుతో తేలిపోయిందని స్పష్టం చేశారు. నీ గురువుపై విశ్వాసం చూపించడానికి.. తెలంగాణ విధ్వంసం కావలసిందేనా? అంటూ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకెందుకు రెండు రాష్ట్రాలు, ఇద్దరు ముఖ్యమంత్రులు? నిన్ను ఎన్నుకున్న పాపానికి.. చెరిపేయి సరిహద్దులు! అంటూ సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. తెలంగాణా మీద నీ అక్కసు చల్లారుతుందేమో! జై తెలంగాణా అనాల్సిన బాధ నీకు తప్పుతుందేమో!.. ఒక్క మాట గుర్తు పెట్టుకో.. ఒక్క బొట్టు నీరు అక్రమంగా అప్పజెప్పినా, మరో పోరాటం చూస్తావంటూ సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రాంతేతరుడు మోసం చేస్తే తరిమి, తరిమి కొడతాం! ప్రాంతం వాడు మోసం చేస్తే ఇక్కడే పాతి పెడతాం! తెలంగాణను పీక్కుతింటున్న రాబందుల పని తప్పక పడతామని ఈ సందర్భంగా కేటీఆర్ హెచ్చరించారు.

# మహిళలకు స్వయం ఉపాధి పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో ఒకేసారి రూ.21వేల కోట్లు వేశాం. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లు వేశాం. తక్కువ ఇబ్బందులు, ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను రైతులు ఎంచుకోవాలని సూచించారు. బీజేపీపై మంత్రి సీతక్క హాట్ కామెంట్స్ చేశారు. తాము బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తీసుకొస్తుంటే బీజేపీ జీర్ణించు కోలేక పోతోందన్నారు.

బీసీల రిజర్వేషన్లకు బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకమే అని ఫైర్ అయ్యారు. బీసీల సాధికారత కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బీసీలకు రిజర్వేషన్లు రావాలన్నారు మంత్రి సీతక్క. ఈ సందర్భంగా తన శాఖ పరిధిలోని అంశాలపై, ఇతర ప్రభుత్వ పథకాలపై మాట్లాడారు. బడి పిల్లల యూనిఫార్మ్ ల ద్వారా మహిళ సంఘాలకు 30 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు సీతక్క. తమ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లను కూడా చేస్తోందన్నారు. అంబానీ లాంటి కోటీశ్వర్లు నడిపే సోలార్ ప్లాంట్లు కూడా మహిళ సంఘాలకు ఇస్తున్నామని వివరించారు.

# బనకచర్లపై భేటీలో చర్చకు రాలేదు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అజెండాలో వారు కడతామనే ప్రతిపాదనే చర్చకు రానప్పుడు ఆపాలన్న చర్చే ఉండదన్నారు. ఇది అపెక్స్ కమిటీ భేటీ కాదని చెప్పారు. తెలంగాణ హక్కులను కేసీఆర్ గతంలో ఏపీకి ధారాదత్తం చేశారు. ఆయన చేసిన తప్పులను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో కేంద్ర ప్రభుత్వం కేవలం నిర్వాహక పాత్రే పోషించింది. కేంద్రం ఎవరివైపూ మాట్లాడలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. అంతకుముందు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. అన్ని రిజర్వాయర్లు, కెనాల్స్ వద్ద యుద్ధప్రాతిపదికన టెలీమెట్రీలు ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. కృష్ణా నదీజలాల వాడకం లెక్కలపై అనుమానాలున్నాయి. టెలీమెట్రీలు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాం. కేంద్రం నిధులు ఇవ్వకపోయినా రాష్ట్రమే నిధులు కేటాయిస్తుందని చెప్పాం. వీటి ఏర్పాటుపై గత ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించింది. ఈ భేటీ సందర్భంగా టెలీమెట్రీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

# బనకచర్లపై చర్చ జరగలేదని అంటారా?

## సిఎం రేవంత్ వ్యాఖ్యలపై హరీష్ రావు మండిపాటు

హైదరాబాద్,జూలై16(వార్త వేదిక సూర్య): తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీలో మొదటి అంశమే బనకచర్ల అని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ.. బనకచర్ల ప్రస్తావనే రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని.. ఆయన మాటలు, చేతలకు పొంతన ఉండదని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్టు, ఇతర అంశాల పరిష్కారానికే కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారని హరీష్ చెప్పారు. రాష్ట్రంలో భాజపా, తెదేపా రిమోట్ పాలన కొనసాగుతోంది. కమిటీ నిర్ణయాన్ని అంగీకరిస్తామని సీఎం రేవంత్ చెప్పడం సబబు కాదన్నారు. బనకచర్లపై కేంద్రం భేటీయే తప్పు.. సీఎం పాల్గొనడం మరో తప్పు. 4 కేంద్ర సంస్థలు తిరస్కరించిన ప్రతిపాదనపై సమావేశం ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తూ సీఎం మరణశాసనం రాశారు. బేషరతుగా ఆయన క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

### - కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్

**సికింద్రాబాద్, జూలై 16(వార్త వేదిక సూర్య):** మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందామని బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ అన్నారు. బుధవారం లలితనగర్ పార్క్ ఏర్పాటు చేసిన వనమహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రకృతిని కాపాడండి, భవిష్యత్తును సురక్షితంగా ఉంచుదాం. అదేవిదంగా పర్యావరణం లేనిదే మనం లేము, మన అభివృద్ధి లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాజేష్, పాకసాయి, కృష్ణకుమారి, భూలక్ష్మి, హార్టికల్చర్ మేనేజర్ మహేశ్వరి, సూపర్వైజర్ ప్రవీణ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## చండీయాగం పూర్ణాహుతికి హైద్రాబాద్ తరలివెళ్లిన పేట అర్చకులు..

**పెద్ద శంకరంపేట, జూలై 16(వార్తా వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు శ్రీ దౌలతాబాద్. వాసుదేవ శర్మ సారథ్యం లో మెదక్ జిల్లా అధ్యక్షులు శ్రీ. శలాక. రాజేశ్వర్ శర్మ పిలుపు మేరకు హైద్రాబాద్ కాచిగూడ తులజభవన్ ధర్మ శాల లో లోక కళ్యాణార్థం 108 ఋత్విక్కులతో పంచ కుండాత్మక మహా చండీ యాగం మరియు కుబేర పాశుపత హెూమం నిర్వహిస్తున్న సందర్భంగా యాగ సందర్శనార్థం పెద్ద శంకరం పేట చెందిన అర్చకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ.గుడి. చంద్రశేఖర్.ఆర్.కృష్ణ శర్మ, గుడి. సంతోష్ కుమార్, కొక్కొండ.గిరిధర్. గుడి. రామన్న. మంతా. సంగమేశ్వర. రాజ్ కుమార్ తదితరులు తరలి వెళ్లారు..
ఈ సందర్భంగా గుడి. చంద్రశేఖర్ మాట్లాడుతూ. సస్యానుకూల వర్షముల చేత



రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని లోక కళ్యాణార్థం ఈ యాగం నిర్వహిస్తున్నామని ఇట్టి మహా చండీ యాగాన్ని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి. కొండా. సురేఖ గారు జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభం చేసి 3 రోజుల పాటు వేలాది మంది భక్తుల సమక్షంలో నిర్వహించి నేడు యాగ సమాప్తి మహా పూర్ణాహుతి నిర్వహిస్తున్నామని తెలిపినారు.

## ప్యాచ్ వర్క్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్

**సికింద్రాబాద్, జూలై 16(వార్తా వేదిక సూర్య):** బోనాల పండుగ సందర్భంగా బౌద్ధనగర్ డివిజన్ పలు ఆలయంలో స్థానికులకు రాకపోకలో ఎలాంటి ఇబ్బంది లేకుండా బుధవారం స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ ప్యాచ్ వర్క్



పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు అదేవిధంగా పనుల్లో నాణ్యతమైన విషయంలో రాజిపడకూడదాని పేర్కొన్నారు ఆమె వెంట స్థానిక నేతలు ఉన్నారు.

## పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో జిహెచ్ఎంసి సిబ్బందితో పరిశుభ్రం చేయిస్తున్న కాంగ్రెస్ నాయకులు వనం శ్రీనివాస్ యాదవ్

**సికింద్రాబాద్, జూలై 16(వార్తా వేదిక సూర్య):**
ఈ నెల 20వ తేదీన జరగబోయే బోనాల పండుగ సందర్భంగా పంజాగుట్ట పోచమ్మ బస్తీ పలు దేవాలయంలో బుధవారం సోమాజిగూడ డివిజన్ కాంగ్రెస్ నాయకులు వనం శ్రీనివాస్ యాదవ్ జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి పరిశుభ్రం చేయించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ వార్డు మెంబర్ నాగరాజు, పుణ్య భాను ప్రకాష్, దీపక్, తదితరులు పాల్గొన్నారు.



# రంగారెడ్డి జిల్లాలో రూ. 8,158 కోట్ల బకాయిల విడుదలకు డిమాండ్

### శంషాబాద్ జాతీయ రహదారిపై రాస్తారోకో

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 16(వార్త వేదిక సూర్య):**
పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లాలో ఎస్ఎఫ్ఐ (భారత విద్యార్థి ఫెడరేషన్) ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు కే.వై. ప్రణయ్ నేతృత్వంలో ఈ ఆందోళన జరిగింది. పెండింగ్ బకాయిల విడుదల కోసం ఎస్ఎఫ్ఐ ఆందోళన రంగారెడ్డి జిల్లాలోని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న రూ. 8158 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శంషాబాద్ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కే.వై. ప్రణయ్, బి. శంకర్‌లు మాట్లాడుతూ... గత ఆరేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు, స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉంచడం ద్వారా ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని ఆరోపించారు. బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు తమ పై చదువుల కోసం సర్టిఫికెట్లు తీసుకోవడానికి కళాశాల యాజమాన్యాల వద్దకు వెళ్లినప్పుడు, ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని చెబుతున్నారని తెలిపారు.

#### ప్రభుత్వ అలసత్వంపై ఆగ్రహం

ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచినా, విద్యార్థులకు ఇవ్వాల్సిన రూ. 8158 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం సిగ్గుచేటని నాయకులు అభివర్ణించారు.



ఒకవైపు కళాశాల యాజమాన్యాలు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోతే తరగతులు నిర్వహించకుండా బహిష్కరిస్తున్నాయని, దీనివల్ల విద్యార్థులు తమ తరగతులను నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఇంత జరుగుతున్నా, రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యా వ్యవస్థ పట్ల చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు.
తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక, ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లు విడుదల చేయక విద్యార్థులు తమ చదువులను మధ్యలోనే ఆపివేసి పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేసుకుంటున్నారని తెలిపారు. జిల్లాలో విద్యార్థులకు దాదాపు రూ. 750 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. రేవంత్ రెడ్డి విద్యా రంగానికి పెద్దపీట వేస్తామని చెప్పినప్పటికీ, ఆచరణలో మాత్రం శూన్యం అని, విద్యాశాఖ మంత్రి లేకుండా ప్రభుత్వాన్ని నడుపుతున్న తీరు చూస్తే విద్యా వ్యవస్థ పట్ల వారికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. భవిష్యత్ కార్యాచరణ ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి పోరాటాలకు పూనుకుంటామని ఎస్ఎఫ్ఐ హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, చరణ్, అరుణ్, వంశీ, తరంగ్, విప్లవ్, చరణ్, ప్రసాద్, కౌశిక్, తనిష్క, తరుణ్, ఉదయ్, శ్రీను, సాయి, హర్ష, సతీష్ సహా వేలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# అపార్ట్‌మెంట్లకు నీళ్లు, ప్రజలకు కష్టాలు

### - జలమండలిపై బీఆర్ఎస్ ఫైర్.

### అక్రమ వసూళ్లు, చట్ట ఉల్లంఘనలు: మణికొండ జలమండలిపై బీఆర్ఎస్ ఆరోపణలు.

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 16(వార్తా వేదిక సూర్య):**
మణికొండ మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్యలపై భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు, కార్యకర్తలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 6, 2025న ప్రారంభించిన అలుకాపూర్, ఎల్.ఐ.సి. కాలనీలలోని రిజర్వాయర్ల పనులు పూర్తికాకపోవడం, నీటి సరఫరాలో జలమండలి అధికారులు నిర్లక్ష్యం వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అలుకాపూర్, ఎల్.ఐ.సి. కాలనీలలోని రిజర్వాయర్లను తూతూ మంత్రంగా ప్రారంభించి వదిలేశారని, దీనివల్ల ప్రజలకు తాగునీటి కష్టాలు తీరడం లేదని ఆరోపించారు. ప్రజల వద్ద నుండి చట్టవిరుద్ధంగా వాల్యు ఛార్జీలు వసూలు చేస్తున్నారని, కానీ అందుకు తగ్గట్టుగా నీటిని విడుదల చేయడం లేదని ఆరోపణలు చేశారు. ప్రతి ఇంటికి సమన్యాయంగా నీటిని సరఫరా చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మున్సిపల్ చట్టం ప్రకారం 240 గజాల ఇళ్లకు, అపార్ట్‌మెంట్లకు ఆక్యుపేషన్ సర్టిఫికెట్లు అవసరం లేదని, ఈ విషయంలో జలమండలి అధికారులకు అధికారం లేదని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం



చేశారు. అయినప్పటికీ, జలమండలి అధికారులు తమ ఇష్టానుసారం వ్యవహరిస్తూ, అక్రమ కట్టడాలు అంటూ అధిక నీటి బిల్లులు వసూలు చేస్తున్నారని ప్రజలు తెలియజేశారు. మణికొండ మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, లక్ష్మణ్ రావు అందే, రూపా రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, సంగం శ్రీకాంత్, కిరణ్ యాలాల, బొడ్డు శ్రీధర్, బాబు రావు, ఆరిఫ్ మొహమ్మద్, సుమ నళిని, భాను చందర్, మాల్యాద్రి నాయుడు, షేక్ ఆరిఫ్, అజయ్, చెరుకూరి బాలాజీ, నర్సింగ్ రావు, బెన్నీ, ఆశ్వక్ అలీ, అష్రఫ్, నరసింహ రెడ్డి, శేఖర్ తదితరులు ప్లకార్డులతో జలమండలి కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సంబంధిత అధికారులు తక్షణమే దృష్టి సారించి, ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. నిరసన అనంతరం, వారు అధికారులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వ్రాతపూర్వక ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు.

# రాష్ట్రపతి నిలయంలో ఉత్సాహభరితంగా "డిజిటల్ స్కిల్స్ డే"లో పీజేటీఎయూ ప్రతిభ చాటిన విద్యార్థులు

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 16(వార్త వేదిక సూర్య):**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం (పీజేటీఎయూ)కు చెందిన చివరిసంవత్సర విద్యార్థుల ప్రతినిధి బృందం జూలై 15న రాష్ట్రపతి నిలయంలో నిర్వహించిన "ఎ ఐ మరియు డిజిటల్ నైపుణ్యాల ద్వారా యువశక్తి సాధన" (యూత్ ఎంపవర్మెంట్ త్రు ఎ ఐ అండ్ డిజిటల్ స్కిల్స్) అనే ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంన్నారు.

ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం (వరల్డ్ యూత్ స్కిల్స్ డే) సందర్భంగా జాతీయ సూత్రప్రాయ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల సంస్థ ( ఎన్ ఐ - ఎం ఎస్ ఎం ఈ ) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహిస్తూ పాల్గొన్న విద్యార్థులు సలీం పాషా, తేజశ్రీ, శ్రీజా, కావ్య, ప్రవళిక ఉగ్గే తదితరులు తమ సృజనాత్మకతను, సాంకేతిక నైపుణ్యాలను ప్రతిబింబించేలా తమ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ముఖ్యంగా వారు రూపొందించిన వినూత్న వ్యవసాయ యంత్రాలు,




మట్టిపరిశీలన కిట్లు, ఎ ఐ ఆధారిత వ్యవసాయ అనువర్తనాలు మొదలైనవి ప్రేక్షకుల అభినందనలు పొందాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి నిలయం డైరెక్టర్ ఇచ్చిన ప్రేరణాత్మక సందేశం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. "21వ శతాబ్దపు నిరక్షరాస్యులు చదవలేని వారికాదుబీ మార్పును అంగీకరించలేని వారే" అనే మాటలు విద్యార్థులను ప్రేరేపించాయి. సంగారెడ్డిలోని అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల "బహుళోపయోగ వ్యవసాయ యంత్రం", పాలెంలోని అగ్రికల్చర్ కళాశాల విద్యార్థుల "మట్టి పర్యవేక్షణ కిట్" వంటి ప్రాజెక్టులు వ్యవసాయ రంగంలోని సాంకేతిక అభివృద్ధికి నిలువెత్తు ఉదాహరణలుగా నిలిచాయి.

ఈ అనుభవం పీజేటీఎయూ విద్యార్థుల్లో నవీన ఆలోచనలకు బీజం వేసింది. వ్యవసాయ రంగం మాత్రమే కాకుండా, ఇతర రంగాల్లోనూ డిజిటల్ పరిజ్ఞానం వినియోగించే సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా ఈ కార్యక్రమం ఎంతో ప్రేరణనిచ్చిన ఘట్టంగా నిలిచింది. ఈ కార్యక్రమం ద్వారా విద్య, మార్పు, ఆవిష్కరణ, నాయకత్వం వంటి విలువలు యువతలో బలపడుతున్నాయని, భవిష్యత్ భారతానికి ఈ తరం యువత ఒక ఆస్తిగా మారుతున్నారని విశ్లేషకులు అభిప్రాయప డుతున్నారు.

# భైరగూడ రహదారి సమస్యపై శ్రీనివాస్ రెడ్డి స్పందన

### - కేంద్రానికి నివేదిస్తానని హామీ


**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 16(వార్తా వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భైరగూడ - నర్సింగి రహదారి ఆర్మీ పరిధిలో ఉండడం వల్ల కాలనీ వాసులు ఎదుర్కొంటున్న రాకపోకల సమస్యపై భైరగూడ కాలనీవాసులు బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ మరియు ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి ని కలిశారు.శ్రీనివాస్ రెడ్డికాలనీవాసులతో కలిసి ప్రత్యక్షంగా రహదారి మార్గాన్ని సందర్శించారు. అనంతరం, ఈ సమస్యను చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి తెలియజేసి, కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, కేకే నగర్, విఘ్నేశ్వర కాలనీ, దత్తాత్రేయ కాలనీ, రంగారెడ్డి కాలనీ మధ్యలో ఉన్న సుమారు 5 ఎకరాల ప్రభుత్వ భూమిలో సేవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటును ఆపాలని కోరుతూ, కాలనీవాసులు శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షుడు కొండె మహేష్ యాదవ్, సీనియర్ నాయకులు మహాలింగం, పి.ఎస్. మల్లారెడ్డి, దామోదర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ప్రశాంత్ నాయక్, శేఖర్ ముదిరాజ్, శ్రీనివాస్, నర్సింగ్ రావు, పవన్ సాయి, అర్జున్, శివ లీల, భాగ్య, ప్రదీప్ గౌడ్ తదితరులు



పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో రూ.71 కోట్లతో సీసీ రోడ్డు, రైల్వే బ్రిడ్జి పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 16(వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ నియోజకవర్గంలో జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రూ. 71 కోట్ల విలువైన సీసీ రోడ్డు, రైల్వే బ్రిడ్జి పనులను రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ బుధవారం పరిశీలిం చారు. పనుల పురోగతిని, నాణ్యతను స్వయంగా పరిశీలించి, అధికా రులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...ఈ సీసీ రోడ్డు, రైల్వే బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే మైలార్‌దేవపల్లి నుండి శాస్త్రిపురం, వట్టపల్లి వెళ్లే ప్రజలకు ప్రయాణ దూరం గణనీయంగా తగ్గుతుంది అని తెలిపారు. ఇది నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమని, ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, ప్రజలకు సులువైన, వేగవంతమైన ప్రయాణాన్ని అందించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకు రావడానికి అన్ని చర్యలు తీసుకుంటు న్నామని ఆయన వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి





ప్రభుత్వం కట్టుబడి ఉందని, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పునరుద్ఘాటించారు. పనులను వేగవంతం చేయాలని, నాణ్యతా ప్రమాణాలను పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఈఈ శ్రీనివాస్, డీఈ కార్తీక్, రాజేంద్రనగర్ సర్కిల్ డీసీ రవికుమార్, ఈఈ నరేందర్, స్థానికులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**- కలెక్టర్ హనుమంతరావు**



**మోత్కూరు,జూలై 16 (వార్తా వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇటీవల చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తును పాత రికార్డు ప్రకారం ఆధారంగానే క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తహాశీల్దార్ ను ఆదేశించారు బుధవారం మోత్కూరు తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి-రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తుల పురోగతిని సమీక్షించారు. రెవెన్యూ సంబంధిత తప్పిదాలకు తావు లేకుండా వేగంగా పరిష్కారం చేయాలన్నారు.

సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా భూభారతి వ్యవస్థలో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తుదారులకు వెంటనే నోటీసులు జారీ చేసి ప్రక్రియను ఆలస్యం చేయకుండా ముందుకు తీసుకెళ్లాలన్నారు. పెండింగ్ కేసులు నిల్వ ఉండకుండా ప్రాధాన్యత క్రమంలో డిస్పోజ్ చేయాలని అన్నారు. మోత్కూరు మండల తహసీల్దార్ లాగిన్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులన్నింటినీ వేగవంతంగా పరిష్కరించాలని, పాత భూ రికార్డులను జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ పరంగా ఒక్క తప్పిదం కూడ జరగకూడదని కలెక్టర్ హెచ్చరించారు. మాడ్యుల్ వారీగా దాఖలైన భూభారతి కేసులను నిరంతర మానిటరింగ్ చేస్తూ, ఫీల్డ్ స్థాయిలో విచారణలు పూర్తయ్యాక తుది ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన సూచించారు. పెండింగ్ లేకుండా త్వరితగతిన కేసులు డిస్పోజ్ చేయడంపై దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, డీటీ ఉపేందర్ పాల్గొన్నారు.

పాటిమట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన సరఫరా సమస్యలు వెంటనే పరిష్కరించాలి .

అనంతరం కలెక్టర్ మండలంలోని పాటిమట్ల గ్రామాన్ని సందర్శించి, నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. నిర్మాణ సామగ్రి (ఇసుక, సిమెంట్, ఇటుకలు ఇతర సామాగ్రి) సరఫరా సమయంలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పనులు నాణ్యతతో నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు ఆలస్యం కాకుండా అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# ధర్మారెడ్డిపల్లె కాల్వ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**- శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**వలిగొండ, జూలై 16 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని గోకారం చెరువు వద్ద గల ధర్మారెడ్డిపల్లి కాలువ పనులను త్వరితగతిన పూర్తిచేసి రైతులకు సాగు నీరు అందించాలని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గోకారం వద్ద నీటిపారుదల శాఖ, విద్యుత్,రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన సమావేశంలో గత ప్రభుత్వం కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును మాత్రమే నిర్మించారని, చిన్ననీటి కాల్వలను పట్టించుకోలేదని, నామ మాత్రంగా నిధులు మంజూరు చేశామని గొప్పలు చెప్పుకున్నారు తప్ప నిధులు విడుదల విడుదల చేయలేదని అన్నారు. అనంతరం ధర్మారెడ్డిపల్లి కాల్వకు కొనసాగుతున్న కాలువ పనులను అధికారులతో, రైతులతో కలిసి పరిశీలించారు. కాలువ నిర్మాణంలో భూసేకరణ పనులు శరవేగంగా చేపట్టాలని, కాలువ పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్థి చేసి రైతుల పంట పొలాలకు నీరు అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు మనోహర్, కృష్ణారెడ్డి, చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, స్థానిక తహాశీల్దార్ దశరథ, విద్యుత్ అధికారులు డీఈ మల్లికార్జున్, నాయకులు భీమా నాయక్, నూతి రమేష్, చిట్టెడి జనార్దన్ రెడ్డి, పాశం సత్తిరెడ్డి, తుమ్మల యుగందర్ రెడ్డి, బాతరాజు బాల్ నర్సింహా, చెరుకు శివయ్య, గూడూరు శ్రీధర్ రెడ్డి, బెలిద నాగేశ్వర్, బోళ్ల శ్రీనివాస్, ఉలిపే మల్లేశం, నోముల మల్లేశం, పలుసం సతీష్, గరిసె రవి, వంగాల అశోక్, ఎస్ కె రసూల్, బద్దం సంజీవరెడ్డి, కంకల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల18న జరిగే ప్రకాశం శర్మ 9వ వర్ధంతి సభను విజయవంతం చేయాలి



**మోత్కూరు, జూలై 16 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ బుజిలాపురం గ్రామంలో, ప్రజా ఉద్యమ నాయకుడు, పీడిత ప్రజల విముక్తి కై పోరాడిన సీపీఎం మండల నాయకుడు మోత్కూరు ప్రకాశం శర్మ 9వ వర్ధంతి సభ జరగుతుందని, పార్టీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సుబుధవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో కోరారు.నాటి తెలంగాణ పోరాట స్పూర్తిని, నేటి యువత కొనసాగించాలని, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, ప్రజా చైతన్యంతో రజాకార్లను తరిమికొట్టి, పేదలచేత బాందూకులు పట్టించి, బానిసత్వ నిర్మూలన కోసం ఉద్యమాలు నిర్వహించిన ఘనత వీరతెలంగాణ విప్లవ పోరాటానికి, కమ్యూనిస్టులకు ఉందని అన్నారు.

మహోన్నత మైన ఉద్యమాల ద్వారా అనేక గ్రామాలు, నైజాం నవాబుకు వ్యతిరేకంగా ఎదురొడ్డి, వెట్టిచాకిరి నుండి విముక్తి చేయడమే కాక, వేలఎకరాల భూమి పంచిన వీర చరిత్ర, కమ్యూనిస్టులకు, ఎర్ర జెండాకు ఉందన్నారు. పేదల కష్టాలు, దోపిడీ, ఉన్నంత వరకు, కార్మిక, కర్షక, రైతు, ప్రజా సమస్యల పై వామ పక్షాలు ఉద్యమాలు నిర్వహిస్తున్నాయని, ఎర్ర జెండా పోరాటల ద్వారానే పేదల బ్రతుకులు మారుతాయని తెలిపారు. పల్లెలలో పార్టీ నిర్మాణాన్ని పటిష్టపరచి, ప్రజా సమస్యల పరిష్కార వేదికగా, ప్రతి కార్యకర్త, ఏకాగ్రత, దృడసంకల్పంతో, అమరుల ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు.

18న జరిగే ప్రకాశం వర్ధంతి సభకు ముఖ్య అతిధులుగా, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్,, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు విశ్రాంతి ప్రిన్సిపాల్ మోత్కూరు నరహరి శర్మ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ లు హాజరౌ తున్నారని తెలిపారు..

# మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు**

**భూదాన్ పోచంపల్లి, జూలై 16 (వార్తా వేదిక సూర్య):** మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామ పరిధిలోని విజ్ఞాన యూనివర్సిటీలో చెలగాటం ఆడుతున్న విజ్ఞాన్ యూనివర్సిటీ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో న్యాయం చేస్తామని యూనివర్సిటీ సీఈ ఓ హామీ ఇచ్చి, నేటికీ 106రోజులు గడుస్తున్న ఇప్పటికీ ఆ కుటుంబానికి ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదని అన్నారు. శ్యామ్ చరన్ కుటుంబ సభ్యులు న్యాయం



బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న శాంచరణ్ విద్యార్థి మూడు నెలల క్రితం క్వారీలో ప్రమాదవశాత్తు న పడి మృతి చెందాడు. బొడ్డు చరణ్ మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మృతుడి కుటుంబ సభ్యులు రిలే దీక్షలు చేపట్టారు. ఈ దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో కోసం యూనివర్సిటీలో రెండు రోజులుగా దీక్షలు చేస్తున్నారని , ఈ దీక్షకు ఎస్ఎఫ్ఐ గా సంఘీభావం తెలిపిందని అన్నారు . యూనివర్సిటీ అధికారుల వైఖరి వీడి కుటుంబానికి న్యాయం చేయాలని, శ్యామ్ చరణ్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామ ని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మృతుడి తండ్రి బాను ప్రతాప్ , ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్,నాయకులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## వడ్డెర కాలనీ నుంచి సుందరయ్య కాలనీ వరకు కరెంట్ స్తంభాలు రోడ్డు వెంట నిర్మించాలి

**మోత్కూరు, జూలై 16 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని వడ్డెర కాలనీ నుండి సుందరయ్య కాలనీ వరకు ఉన్న రోడ్డులో వీధిలైట్లు లేక ప్రజలు త్రీవ ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య ఆవేదన వ్యక్తంచేశారు. బుధవారం నాడు ఈ మేరకు సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వడ్డెర కాలనీ సుందరయ్య కాలనీ వరకు రాత్రిపూట వెళ్లే బాటసారులకు పాములు తేళ్లు కరిచే ప్రమాదం ఉందన్నారు. వెంటనే విద్యుత్ అధికారులు స్తంభాలు వేసి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ శాఖ సహాయ కార్యదర్శులు గౌలుసుల యాదగిరి, కడమంచి వీరస్వామి సీనియర్ నాయకులు తాదూరు లక్ష్మీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అనుకూలంగా ప్రతి గ్రామానికి బస్సులు నడపాలి

**- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయకుమార్**




**రామన్నపేట, జులై 16(వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడిపి విద్యార్థుల తీవ్రమైన సమస్యను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయకుమార్ ఆర్టీసి అధికారులను డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంతకాల సేకరణ నిర్వహించి అనంతరం మాట్లాడుతూ రామన్నపేట మండలంలో అమ్మనబోలు, వేముల కొండ, కక్కిరేణి,చౌటుప్పల్ ప్రధాన రూట్లో బస్సులు సకాలంలో నడవకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని దీని మూలంగా చదువును మానేయాల్సి వస్తుందని ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తూ రోజుకు సుమారుగా 100 రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తుందని అనేకసార్లు విన్నవించిన ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు పెడచెవిన పెడుతున్నారని అన్నారు. వెంటనే బస్సులు పునరుద్ధరించి విద్యార్థుల సమయానగుణంగా బస్సులు నడపాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నార్కెట్ పల్లి డిపోను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బత్తిని సందీప్ బూడిద ఆదిత్య,భూక్య సంతోష్, యాదాసు కళ్యాణి,చైతన్య తదితరులు పాల్గొన్నారు.






## సినియర్ జర్నలిస్ట్ వెంకటేశ్వర్లు మాతృమూర్తి క్రిష్టమ్మ అకాల మృతి పట్ల సంతాపం

**మోత్కూరు, జూలై 16 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు మాతృమూర్తి కిష్టమ్మ మంగళవారం రాత్రి ఆకాల మృతి చెందారు. ఆమె ఆకాల మృతి పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు ఆమె మృతదేహానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ , జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్య గిరి ఉన్నారు.

## టాటా ఆల్ట్రోజ్ కారు షోరూమ్ ప్రారంభించిన మున్సిపల్ మాజీ చైర్మన్

**మోత్కూరు, జూలై 16 (వార్తా వేదిక సూర్య):** వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు అందించి ప్రజల నుంచి మన్ననలు పొందాలని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి సింగిల్ విండో ఛైర్మెన్. పేలపూడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ చైర్మన్ , గుర్రం కవిత లు అన్నారు. బుధవారం నాడు మోత్కూరులోని నాగార్జున రైతు సహకార బ్యాంక్



ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన టాటా గ్రూప్ కు చెందిన టాటా అల్ట్రోజ్ కారు షోరూమ్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ , మండల అధ్యక్షుడు శివార్ల శ్రీనివాస్ యాదవ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు జిట్ట లక్ష్మయ్య, తాళ్లపల్లి స్వామి టాటా కారు కంపెనీ గ్రూప్ జనరల్ మేనేజర్ శరత్ కుమార్, సేల్స్ మేనేజర్ ఎం.డి యాకుబ్, టీమ్ లీడర్ సంపత్ , కస్టమర్ అద్వటైజర్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లును పరామర్శించిన భా.జ.పా నాయకులు

**మోత్కూరు, జూలై 16 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు మాతృమూర్తి కిష్టమ్మ ఆకాల మృతి చెందడం పట్ల భాజపా మండల నాయకులు వెంకటేశ్వర్లను పరామర్శించారు. అనంతరం క్రిష్టమ్మ మృతదేహానికి కృతదేహానికి పూలమాలలు వేసి నివాళు




లర్పించారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య, అధికార ప్రతినిధి గౌరవ్ శ్రీనివాస్ గుప్తా, జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, పోచం సోమయ్య, మండల అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్, బీసీ సంఘం నాయకులు లింగంపల్లి రఘువర్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 16/07/2025,** బుధవారం

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 16,93,082/-**

**శ్రీ స్వామి వారికి 440 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 22,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 57,300/- |
| కైంకర్యములు | - | ----- |
| సుప్రభాతం | - | 7700/- |
| బ్రేక్ దర్శనం | - | 85,500/- |
| వ్రతాలు | - | 14,400/- |
| వాహన పూజలు | - | 3,300/- |
| VIP దర్శనం | - | 1,20,000/- |
| ప్రచారశాఖ | - | 11,000/- |
| పాతగుట్ట | - | 4,170/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,68,000/- |
| యాదఋషి నిలయం | - | 29,372/- |
| సువర్ణ పుష్పార్చన | - | 28,600/- |
| శివాలయం | - | 4000/- |
| శాశ్వత పూజలు | - | -------- |
| పుష్కరణి | - | 400/- |
| ప్రసాదవిక్రయం | - | 5,01,680/- |
| లాకర్స్ | - | 360/- |
| అన్నదానం | - | 40,400/- |
| ప్రసాద వితరణ | - | --- |
| లీజస్ | - | 5,49,560/- |
| ఇతరములు | - | 45,340/- |








## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన అఖిలపక్షం నాయకులు

**వలిగొండ, జులై 16 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని అరూరు గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని గ్రామ అఖిలపక్ష సభ్యులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అందించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో బండారు నరసింహారెడ్డి, పిసాటి వీరారెడ్డి, చిలకమర్రి కనకాచారి, బండి రవికుమార్, ఆవుల స్వామి, జినుకల దానయ్య, పోలేపాక యాదయ్య, ఆవుల బిక్షపతి, జినుకల ఉదేష్, బోగారం దాసు తదితరులు పాల్గొన్నారు.

## మాధగోని జంగయ్య గౌడ్ జన్మదిన వేడుకలు నిర్వహించిన రహీం షరీఫ్

**సంస్థాన్ నారాయణపురం, జూలై 16 (వార్తా వేదిక సూర్య):**
మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్ జన్మదినవేడుకల్లోపాల్గొన్న మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు యండి. రహీం షరీఫ్ సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ



సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు. యండి రహీం షరీఫ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.
ముందుగా జంగయ్య గౌడ్‌కు మూడు రంగుల తల పగా పెట్టీ కేక్ కట్ చేయించి శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరమల్ల వెంకటేష్ గౌడ్ జక్కిడి బాల్ రెడ్డి రత్తు పల్లి యాదయ్య రాసల్ల వెంకటేష్ అందే యాదయ్య యాదవ్, శంకర్ గౌడ్, యండి. వాజిద్ తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ్ కాంపిటీషన్ - 2025 పోస్టర్ ఆవిష్కరణ

**రామన్నపేట, జూలై 16 (వార్తా వేదిక సూర్య):**
నలగొండ జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో బుధవారం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్టు అధికారి కొండూరు సత్తయ్య ఆధ్వర్యంలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ్ కాంపిటీషన్ - 2025 పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ క్విజ్ కాంపిటీషన్ పోటీల కొరకు జూలై 1 ,2025 నుండి ఆగస్టు 21 , 2025 వరకు పాఠశాల, కళాశాల ,యూనివర్సిటీ విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జులై 1




నుండి ఆగస్టు 21 వరకు విద్యార్థులకు ఆన్లైన్లో పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ , సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై కేంద్రీయ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ కవర్లను వాడొద్దని ,ప్లాస్టిక్ బ్యాగులకు బదులుగా పర్యావరణ అనుకూల సంచులను మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్ ,అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు: సిఐ వెంకటేశ్వర్లు

**మోత్కూరు, జూలై 16 (వార్తా వేదిక సూర్య):**
లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠినమైన చర్యలు తీసుకుంటామని సి.ఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. బుధవారం నాడు మోత్కూరు మున్సిపల్ పరిధిలోని శ్రీకాంత్ చారి చౌరస్తా వద్ద విస్తృతంగా వాహన తనిఖీలను నిర్వహించారు..ఈ




తనిఖీలో సరైన పత్రాలు లేని పలు వాహనదారులకు జరిమానాలు విధించారు. వాహనదారులు నెంబర్ ప్లేట్లు హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ కొంపెల్లి సతీష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అదనపు సర్వేయర్‌ను నియమించాలి : సిపిఎం డిమాండ్

### తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేత

**వలిగొండ, జూలై 16 (వార్తా వేదిక సూర్య):**
మండలంలోని 37 గ్రామాల్లో ఉన్న రైతాంగం సర్వేయర్ సక్రమంగా అందుబాటులో ఉండకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తమ యొక్క భూముల ఎక్కువ తక్కువలను సరి చేసుకునేందుకు అనేకమంది తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని, వెంటనే అదనపు సర్వేయర్ నియమించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ దశరథ కు వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ జిల్లాలోని అతిపెద్ద మండలం గా ఉన్న వలిగొండ మండలానికి ఒక్కరే సర్వేయర్ ఉండడంతో వారు సక్రమంగా రైతులకు అందుబాటులో లేక రైతులు తీవ్రంగా ఇబ్బందులు



పడుతున్నారని, ఒకవైపు ఉన్న ఒక్క సర్వేయర్ ను బునాదిగాని, ధర్మారెడ్డి పల్లి, మరియు కాలేశ్వరం కాలువల సర్వేల కోసం పై అధికారులు నిరంతరం పంపుతుండడంతో సర్వేయర్ అందుబాటులో లేకపోవడంతో రైతులు తమ పంట పొలాలను కొలిచేందుకు రోజుల తరబడి తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని, వెంటనే జిల్లా కలెక్టర్ మరియు జిల్లా స్థాయి రెవిన్యూ అధికారులు స్పందించి మండలానికి అదనంగా సర్వేయర్ ను నియమించాలని, రైతాంగ సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య,మండల నాయకులు మంగ బాలయ్య,కందగట్ల సాయి రెడ్డి,కంబాలపల్లి మల్లేశం, రైతులు నరసింహ,నాగయ్య, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్సీని వెంటనే అమలు చేయాలి

### తపస్ రాష్ట్ర క్రీడా కో కన్వీనర్ కొత్తకొండ శ్రీధర్ డిమాండ్

**మోత్కూరు, జూలై 16 (వార్తా వేదిక సూర్య):**
రాష్ట్ర ప్రభుత్వం 2023 నుండి రావాల్సిన పిఆర్సీని వెంటనే విద్యా కమీషన్ నుండి నివేదిక తెప్పించుకొని అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ( తపస్) రాష్ట్ర క్రీడా కో-కన్వీనర్ కొత్తకొండ శ్రీధర్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు మోత్కూరు మండలంలోని వివిధ పాఠశాలను సందర్శించి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం, (తపస్) సభ్యత్వం చేయించారు..
ఈ సంద ర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన తమకు రావాల్సిన ఐదు డి..ఏ.లు పెండింగ్ లో ఉండటంతో ఉపాధ్యాయులంతా త్రీవ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు రావాల్సిన డి ఏ లు. వెంటనే చెల్లించాలని.కోరారు.. ఉపాధ్యాయ సంఘాల జె.ఏ.సి తో చర్చించిన మేరకు ప్రభుత్వం వెంటనే హెల్త్ కార్డులను కేంద్ర ప్రభుత్వం (సి.జి.ఎస్.హెచ్.) మాదిరిగానే అమలు చేయాలని, కే.జీ బీ.వీ ఉపాధ్యాయులకు సమ్మె కాలం జీతం చెల్లించి మినిమం టైం స్కేల్




వర్తింపజేయాలని శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో మోత్కూరు మండల బాధ్యులు లక్ష్మారెడ్డి ,నాగరాజు అడ్డగూడూరు ప్రధాన కార్యదర్శి పెండెం శ్రీనివాస్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు సిమెంట్, స్టీల్ వస్తువులు

# అధిక ధరలకు అమ్మితే కఠినమైన చర్యలు: తహశీల్దార్

**మోత్కూరు, జూలై 16 (వార్తా వేదిక సూర్య):**
ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నిర్మాణాలకు సిమెంట్, స్టీలు వస్తువులు ఎక్కువ ధరలకు విక్రయించకుండా సరసమైన ధరలకే అందే విధంగా బుధవారం నాడు తహశీల్దార్ కార్యాలయంలో ఐరన్ దుకాణాల వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరాశక్తి డెక్కన్ 53 గ్రేడ్, ఓపిసి సిమెంట్ బస్తా ధర 280 రూ.. పరాశక్తి డెక్కన్ 43 గ్రేడ్ పిపిసి సిమెంట్ బస్తా ధర రూపాయలు స్టీల్ 12 ఎం. ఎం. కేజీకి 53.50 టైల్స్ బాత్రూమ్, కిచెన్, పూజ రూమ్, ఎలివేషన్ సంబంధించి ( 12 %18) బాక్స్ 195 రూపాయలు ఫ్లోరింగ్ టైల్స్ (2 ఫీట్స్ x 4ఫీట్స్ ) 40 sÁÖ.. 2 x2 ) బాక్స్ 35 రూ... తీసుకోవాలని నిర్ణయించినట్లు తహశీల్దార్ పి. జ్యోతి తెలిపారు. ఈ ధరలకు మించి అధిక ధరలకు వ్యాపారస్లులు అమ్మినట్లయితే 9390948039 తమ దృష్టికి తీసుకురావాలని, అట్టి వ్యాపరుసులపై చర్యలు కఠినమైన తీసు కుంటామని తహశీల్దార్ హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీ ల్దార్ ఉపేందర్, ఎంపీడీవో బాలాజీ, మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్, సీఐ వెంకటేశ్వర్లు మున్సిపల్ ఇంజనీర్ శ్రవణ్ కుమార్, రెవిన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## రాజేంద్రనగర్‌లో ఆశాల లోకల్ సమస్యలపై ధర్నా

### - డిఎంహెచ్ఓకు మెమొరాండం

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 16(వార్తా వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ మండలంలోని ఆశా వర్కర్ల స్థానిక సమస్యల పరిష్కారానికి బుధవారం డిస్ట్రిక్ట్ మెడికల్ & హెల్త్ ఆఫీసర్ కార్యాలయం ఎదుట తెలంగాణ ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మెమొరాండం సమర్పిం చారు.
ఈ కార్యక్రమానికి యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు జి. కవిత హాజరై ఆమె మాట్లాడుతూ... కాటేదాన్ పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ ఆశావర్కర్లపై విధిస్తున్న అదనపు పనిభారాన్ని తీవ్రంగా విమర్శించారు. పారితోషకాల కు సంబంధించినవి కాకుండా, ఎ ఎన్ ఎం ల రిజిస్టర్లు ఆశాలతో రాయించడం,ఎ ఎన్ సి టార్గెట్‌ను నెలకు 25గా నిర్దేశించడం, చెత్తకుండీల దగ్గర లొకేషన్ ఫోటోలు పెట్టాలని ఆదేశించడం, లెట్స్ శాంపిల్స్ ఆశాలతో తీసించించడం, తదితర అంశాలను ఉదాహరణగా ప్రస్తావించారు. అలాగే ఆధార్ టార్గెట్లు, ఇమ్యూనైజేషన్ క్యారియర్ మోహించడం, నెట్ డేటా సదుపాయాలు లేకపోవడం, యూనిఫార్మ్ అందకపోవడం, జనాభాప్రాతిపదికగా నియామకాలు జరగకపోవడం వంటివి ఆశాలపై అన్యాయంగా భారం మోపుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రిలోని మెడికల్ ఆఫీసర్ మరియు సిస్టర్లు కూడా వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.
ఈ నేపథ్యంలో, డిఎంహెచ్ఓ స్పందిస్తూ, పారితోషక పరిధిలో లేని పనులు ఆశాలను చేయించరాదు. ఎవరు అలా




చేస్తే చర్యలు తీసుకుంటాం, అని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి ఒకరోజు రాజేంద్రనగర్ మండల పరిధిలో అశా వర్కర్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తామని కూడా తెలిపారు.
ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రుద్ర కుమార్, జిల్లా నాయకులు భాస్కర్, లక్ష్మీరాణి, స్వరూప తదితరులు పాల్గొన్నారు. మొత్తం 48 మంది ఆశా వర్కర్లు ఈ ధర్నాలో పాల్గొన్నారు.



## 40వ సారి రక్తదానం చేసిన మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కురిమేటి నవీన్

**మోత్కూరు, జూలై 16 (వార్తా వేదిక సూర్య):**
నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండల కేంద్రంలోని కామినేని ఆసుపత్రిలో చిట్యాల గ్రామానికి చెందిన ఆమనగంటి మంగమ్మకు బుధవారం నాడు గైనకాలజీ ప్రాబ్లం ఉన్నందున ఆపరేషన్ కోసం బి. పాజిటివ్ రక్తం అవసరం కాగా వారి తమ్ముడైన రిషి మోత్కూరు మండలం పాటిమాట్ల గ్రామానికి మాతృ దేవోభవ , పితృదేవోభవ అధ్యక్షుడు కురిమేటి నవీన్‌కు సమాచారం అంధించారు. తనకు సమాచారం రాగానే స్వయంగా వెళ్లి రక్తదానం చేసినట్లు నవీన్ చెప్పారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ ద్వారా అనేక రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ అవసరమైనప్పుడల్లా వారికి సంస్థ ద్వారా ఉచితంగా ఇస్తున్నామన్నారు.. అదే విధంగా అవసరం ఉన్నప్పుడు తాను రక్తదానం చేస్తున్నానని ఇప్పటికీ 40వ సారి ఇచ్చానని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు రక్తదానాన్ని అలవాటుగా చేసుకోవాలని నవీన్ కోరారు.

## పలు కాలనీ వాసులతోఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమావేశం

**ఎల్ బి నగర్, జూలై 16(వార్త వేదిక సూర్య):**
నాగోల్ డివిజన్ పరిధిలోని సౌత్ అండ్ పార్క్ కాలనీ కమ్యూనిటి హాల్ నందు చుట్టుప్రక్కల కాలనీ(సౌత్ అండ్ పార్క్ కాలనీ, స్వాతి గార్డెన్స్, డీ.పీ.కాలనీ, హరిపూరి కాలనీ, శైలజపూరి) కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సమావేశంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ బాక్స్ టైపు రెయిన్ వాటర్ నాలా పాత నాల నుంచి రైన్ వాటర్ పోవాలా లేదా కొత్త నాలా వేయాలా అనే దాని గురించి చర్చించారు. మీద నుంచి వచ్చే డ్రైన్స్ వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాము. కావున మాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నయ మార్గాలు చూడాలని కోరారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అట్టి బాక్స్ డ్రైన్స్ నిర్మాణ పనుల్లో అధికారులతో చర్చించి తగు ఎత్తుపల్లాలు చూసుకొని పనులు చేయిస్తామని, దానిలో భాగంగా అట్టి సమావేశం నుంచి స్థానిక జీ.హెచ్.ఎం.సీ. అధికారి రమేష్ గారికి ఫోన్ చేసి కాలనీ నందు కాలనీవాసులచే పర్యటించి సాధ్యాసాధ్యలు పరిశీలించి సరియగు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దానికి అధికారులు మాట్లాడుతూ తప్పకుండా అట్టి కాలనీ లో పర్యటించి తగు నివేదిక అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు అనంతుల రాజిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, కత్తుల రాంబాబు, భాస్కర్



యాదవ్, కాలనీ ప్రధాన కార్యదర్శి రవికుమార్, అధ్యక్షులు రమేష్, అజయ్, కిషోర్, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## నల్లగొండ తహసిల్దార్ కార్యాలయాన్ని అర్బన్, రూరల్‌గా విభజించాలి

**పాలడుగు నాగార్జున సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిమాండ్**


**నల్లగొండ, జూలై 16 (వార్తా వేదిక సూర్య):** నల్లగొండ అర్బన్ మరియు రూరల్ ప్రాంతాలలో జనాభా అధికంగా ఉండటంతో ప్రజలు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో లినల్లగొండ తహసిల్దార్ కార్యాలయాన్ని అర్బన్ మరియు రూరల్‌గా విభజించాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు.

ఈరోజు దొడ్డి కొమరయ్య భవనంలో సిపిఎం నల్లగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో నాగార్జున మాట్లాడుతూ, లక్షన్నర మందికి పైగా జనాభా ఉన్న నల్లగొండ మండలంలో వీఆర్వో, వీఆర్ఏల వ్యవస్థ లేకపోవడంతో కులం, ఆదాయం, జనన మరణ పత్రాలు, భూమి సమస్యల పరిష్కారానికి ప్రజలు రోజూ గంటల తరబడి క్యూలలో నిలబడి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో పాలకులు ఇచ్చే వాగ్దానాలు అమలవడం లేదని విమర్శించిన ఆయన, వెంటనే అర్బన్ మరియు రూరల్ మండలాలుగా విభజించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

అలాగే, నల్లగొండ - ముశంపల్లి - కనేకల్ -నల్గొండ- నర్సింగ్ పట్ల రహదారి నిర్మా ణానికి శంకుస్థాపన చేసిన 15 నెలలు గడిచినా పనులు పూర్తికాలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మరియు మంత్రి అయిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు శంకుస్థాపనలకే పరిమితం కాకుండా పనులను వేగంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.నల్గొండ నియోజకవర్గంలోని ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించేందుకు చిన్న నీటి కాలువల ద్వారా ప్రతి ఎకరానికి నీరందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను తక్షణమే విడుదల చేయాలని, అర్హులైన పేదలకు ఇండ్లు లభించకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత బస్సు సౌకర్యం ఉన్నప్పటికీ, రోడ్ల పరిస్థితి బాగాలేక గ్రామాలకు బస్సులు నడవడం లేదని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని రోడ్లు, భవనాల మంత్రిని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కార్యదర్శి నలుపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, జిల్లా అంజయ్య, బొల్లు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ నియోజకవర్గ ప్రజలు మనవి

**వడ్త్య రమేష్ నాయక్ బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు**




**దేవరకొండ, జూలై 16(వార్తా వేదిక సూర్య):** కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ ప్రజెంటేషన్ ఈ రోజు 2.00.గంటలకు బి ఆర్ఎస్- పార్టి మాజీ మంత్రి వర్యులు సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ప్రజెంటేషన్ ను వివిధ న్యూస్ చానల్స్ లో వివరిస్తారు. కావున దేవరకొండ నియోజక వర్గ ప్రజలు నాయకులు బి ఆర్ ఎస్ పార్టి కార్యకర్తలు విక్షించవలసినదిగా మనవి.

## చింతపల్లి మోడల్ స్కూల్లో అస్వస్థకు గురైన విద్యార్థి అధికారుల నిర్లక్ష్యమే

**ఎంఎస్ఎఫ్ నియోజవర్గ ఇన్చార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్**

**దేవరకొండ, జూలై 16(వార్తా వేదిక సూర్య):** చింతపల్లి మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలల్లోని విద్యార్థి అస్వస్థకు గురై మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు అని తెలిసిన వెంటనే మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ను అడిగి తెలుసుకొని అనంతరం, వారు మాట్లాడుతూ రాత్రి నుంచి శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా ఉన్నది అని, కడుపునొప్పి వస్తుందని, అక్కడ ఉన్న హాస్టల్ సిబ్బందికి తెలిపితే వారు టాబ్లెట్ ఇవ్వడం జరిగింది, ఈరోజు తగ్గుతుంది అని మోడల్ స్కూల్‌కి వెళ్ళిం దట పరిస్థితి చేయి దాటడంతో 12:00 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు రావడం జరిగింది, కళ్ళ ముందు కనిపిస్తుంది వారు ఆవేదన వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాలు కావస్తున్న రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం, సిగ్గుచేటు అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా విద్యార్థుల పట్ల బాధ్యత యుతంగా వ్యవహరించాలని, ప్రభుత్వ స్కూల్లో హాస్టల్, ఉన్నత అధికారులను వారానికి రెండుసార్లు సందర్శించాలని, ఇట్లాంటి సంఘటనలు మరొక్కసారి జరగకుండా చూడాలని, ఉచిత పథకాలు ఏమి వద్దు, ఉచిత నాణ్యమైన విద్య ఒకటి ఇస్తే చాలు ఆయన తెలిపారు, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ప్రతి ఒక్క విద్యార్థికి కొండంత అండగా నిలుస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం చింతపల్లి మండల అధ్యక్షులు, ఎర్ర వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ సందే ఏసు, సందే లక్ష్మయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.




## బీసు శంకర్ గౌడ్ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న గొంగిడి మహేందర్ రెడ్డి

**ఆత్మకూరు (ఎం), జూలై 16 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ వారి అన్న బీసు శంకర్ గౌడ్ ఇటీవలే అనారోగ్య కారణంగా మరణించారు. మండల కేంద్రములోని స్థానిక పిఎస్ గార్డెన్ లో వారి దశదిన కర్మ కార్యక్రమంలో డిసిసిబి జిల్లా మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి

- **మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదిగి మరో 10 మందికి ఉపాధి కల్పించాలి.**
- **మహిళల పేరు మీదే రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల జారీ..**
- **కోటి మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.**
- **మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఆత్మస్థైర్యానికి అందమైన ఆరంభం**
- **ఇది మా ప్రజా ప్రభుత్వ సంకల్పం : ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ, జూలై 17 (వార్త వేదిక సూర్య):** దేవరకొండ పట్టణంలోని సాయి శివ గార్డెన్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్. పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికిన ప్రజలందరికీ నా ధన్యవాదాలు.. మహిళల సాధికారత, పేదలకు న్యాయం కోసం మన కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది అని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు.

ఇంటి నిర్మాణం వేగంగా పూర్తయేలా ప్రతి వారం బిల్లుల చెల్లింపుతో నిధుల మంజూరు చేస్తున్నాము

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు మహిళల కోసం ప్రత్యేకంగా వడ్డీ లేని రుణాలు అందిస్తున్నారు అని అన్నారు.

ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా ఆడబిడ్డల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రగతి కోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా మహిళా సమాఖ్య సంఘాలకు ఆర్థిక



సహాయం. వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను మహిళలకు పంపిణీ చేశారు.

వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మరోసారి ప్రవేశపెట్టిందని, మహిళల చేతిలో డబ్బులు ఉండాలని మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. లోన్ బీమా, ప్రమాద బీమా వంటి పథకాలను గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచించ లేదని అన్నారు. దేవరకొండలో లోన్ భీమా కింద 37మంది సంఘ సభ్యులకు 34.72 లక్షల రూపాయలు,ప్రమాద భీమా క్రింద 03మంది 30 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు.

దేవరకొండ నియోజకవర్గంలో 4237 మహిళా సంఘాలకు 03 కోట్ల 89 లక్షల రూపాయల వడ్డి లేని రుణాల క్రింద పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు స్త్రీ నిధి కింద 3577మందికి గాను 56 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిపై చేసిన వ్యాఖ్యలను తిప్పి కొట్టిన ఎమ్మెల్యే శ్రీ



నేనావత్ బాలు నాయక్

దేవరకొండ నుంచి నేను రాజీనామా చేస్తా సూర్యాపేట నుంచి నువ్వు రాజీనామా చేసి రా ఎవరు గెలుస్తారో చూద్దాం అని అన్నారు

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మహిళా సంఘాల నాయకురాలు,మహిళా సంఘాల అధికారులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# విద్యాశాఖ ఉన్నత అధికారులతో మంత్రి సమీక్షా చేయటం సంతోషం

**పాలిటెక్నిక్ కాలేజీ లకు ప్రిన్సిపాల్, హెడ్ పోస్టు లను శాంక్షన్ చేయాలి**

**కాలీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి**

**పాలిటెక్నిక్ ఎస్సీ, ఎస్టి, లెక్చరర్ అసోసియేషన్ ,అధ్యక్షుడు, లైసెన్ ఆఫీసర్ మీసాల సైదులు**

**నల్లగొండ, జూలై 16 (వార్తా వేదిక సూర్య):**

ముఖ్యమంత్రి ఆదేశం తో రాష్ట్ర రోడ్ల మరియు సినిమాటోగ్రాఫి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యా శాఖ ఉన్నత అధికారులతో, విద్యా శాఖను సమీక్షించినందకు ముఖ్యంగా ప్రభుత్వ స్కూల్,కాలేజీ,లలో చదివిస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అత్యధిక శాతం ఉంద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వం అంటే బడుగు బలహీన వర్గాల, మహిళా మరియు ఉద్యోగుల పక్షాన నిలిచే ప్రభుత్వం అంటారు. ప్రస్తుతం అందరూ సాంకేతిక విద్యా (ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్) వీటిపై మొగ్గు చూపుతున్నారు.ముక్యంగా పాలిటెక్నిక్ విద్యా పై గతం కంటే ఇప్పుడు ఎక్కువ అడ్మిషన్స్ అవుతున్నవి.ఐతే దాదాపు 25 ప్రిన్సిపాల్,30 కి పైగా హెడ్ పోస్టులు కాలీ గా ఉన్నాయి, ఇందులో 13 కొత్త పాలిటెక్నిక్ కాలేజీలు, డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో వచ్చినవి.వాటికి ఇప్పటి కి పోస్టలు శాంక్షన్ కాలేదు కేవలం ఓ ఎస్ డి (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ) గా ఉన్నారు. మిగతావి 13 రెగ్యులర్ ప్రిన్సిపాల్ పోస్టులు కాళిగా ఉన్నాయి..



ఉదారణకు మన నల్గొండ జిల్లాలో నాగార్జున సాగర్ లోని పాలిటెక్నిక్ ఇప్పటి వరకు పోస్టు శాంక్షన్ కాలేదు.

డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో, తిరుమలగిరి పాలిటెక్నిక్, భువనగిరి , నాగార్జున సాగర్ పాలిటెక్నిక్ శాంక్షన్ అయినవి,దేవరకొండ కు జి ఎం ఆర్ (ఎస్ టి) మరియు హుజూర్ నగర్ కు టెక్నికల్ డిపార్ట్మెంట్ నుండి ప్రపోజల్స్ ఉండే. ఒక్క సాగర్,యాదాద్రి తిరుమలగిరి మాత్రమే శాంక్షన్ అయినవి అందులో నాగార్జున సాగర్ పాలిటెక్నిక్ కు పోస్టు శాంక్షన్ చేయాలి. దయచేసి సాగర్ పోస్టు తో పాటు మిగతా కొత్త 12 పాలిటెక్నిక్ కాలేజీ లకు ప్రిన్సిపాల్, హెడ్ పోస్టు లను శాంక్షన్ చేయాలని అదేవిదంగా పోస్టు లను భర్తీ చేయాలని, గతంలో ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి వర్యులు కోరడం జరిగింది. కానీ పలితం దక్క లేదు. ఇప్పుడు ముఖ్యమంత్రి విద్యా శాఖ మంత్రి గా ఉండటం,వారు ప్రజా పాలనలో బిజీగా ఉండటం, వివిధ విద్యా శాఖ సంఘము నాయకుల ను కలిసే అవకాశాలు లేకపోవటం. ఇప్పుడు , మంత్రి సమీక్షా చేయటం సంతోషం. టెక్నికల్ కమిషనర్ దేవసేన ఐఏఎస్ శాంక్షన్ పోస్టు, ప్రమోషన్ల గురించి సర్వీస్ రూల్స్ గురించి ప్రభుత్వానికి ప్రపోజల్స్ పంపారు.కానీ విద్యాశాఖ అధికారులు ఏలాంటి చర్యలు ఇప్పటికీ తీసుకోలేదు. ఇదేవిధంగా అన్ని విద్యా శాఖ లలో ఏదో విధమైన న సమస్యలు ఉండచ్చు. కావున ఇలాంటి సమీక్షాల వల్ల సమస్యలు తెలుస్తున్నవి. అదేవిదంగా విద్య వ్యవస్థ లో మార్పు వస్తుంది,మార్పు చెందాలని కోరుకుంటున్నాను,1995 బి1996 ఇయర్స్ లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగం లో అసోసియేట్ లెక్చరర్స్ గా రిక్రూట్ ఐనాము ఎస్సీ, ఎస్టి ఉద్యోగులకు ఉన్న విద్య అర్హత లను పరిగణనలోకి తీసుకోవాలి, 45%మార్క్స్ డిగ్రీ, పీజీ ఉంటే చాలు అన్ని రూల్స్ ఉన్నవి ఇదే రూల్స్ లో డిగ్రీ తోనే జనరల్ కేటగిరి అతను సెక్రటరీ గా పదవి లో ఉన్నారు.మాకెందుకు ఇవ్వడం లేదు అన్నారు. ఈ క్రింది రూల్స్ ప్రకారం మాకు ఎలిజిబుల్ ఉంది అన్నారు. GO Ms No.1146,47,178,26 and 310 memo, ఇంకా ప్రభుత్వం జనరల్ కేటగిరి వల్ల కు రిలాక్సేషన్ ఇచ్చి ప్రమోషన్ రిక్రూట్మెంట్ చేసినారు అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో దేవరకొండ నియోజకవర్గంలో రెండు ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు ఎస్సీలకు కేటాయించాలి

**దేవరకొండ, జూలై 16(వార్తా వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికలలో దేవర కొండ నియోజకవర్గంలో రెండు ఎంపీపీ జడ్పీటీసీ స్థానాలు ఎస్సీలకు కేటాయించాలని దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి ఎస్సీ లకు కేటా యించాలని ఎస్సీ నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో 8 మండలాలు, ఒక మున్సిపాలిటీ ఉన్నది. దేవరకొండ నియోజకవర్గంలో దాదాపు రెండు లక్షల యాబై వేలపై చిలుకు ఓటర్లు ఉన్నారు.

అందులో ఎస్సీ ల కు ఓటర్లు దాదాపు 50 వేలకు పైగా, ఎస్సీ జనాభా దాదాపు 2 లక్షల మందికి పైగా ఉన్నారు. దేవరకొండ నియోజకవర్గ ఏర్పాటు జరిగిన నాటి నుండి ఇప్పటి వరకు నియోజకవర్గంలో ఎస్సీ సామాజిక వర్గానికి సరైన రాజకీయ అవకాశాలు రావడం లేదు. దాదాపు రెండు దశాబ్దాలుగా కనీసం ఒక్కటైనా ఎంపీపీ జడ్పీటీసీ స్థానాలు కేటాయించలేదు. కావున ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో సామాజిక న్యాయం పాటిస్తూ నియోజకవర్గంలో ఉన్న 8 మండలాలల్లో కనీసం రెండు ఎంపీపీ., జడ్పీటీసీ స్థానాలు కేటాయించి ఎస్సీ సామాజిక వర్గానికి న్యాయం చేయగలరని కోరుకుంటున్నాము. గతంలో ఉన్న ఉమ్మడి ఐదు మండలాలలో నేటి వరకు రొటేషన్లో భాగంగా దేవరకొండ, పి.ఏ. పల్లి, చందంపేట మండలాలు ఎస్సీలకు రిజర్వ్




కాలేదు.కావున స్వాతంత్ర్యం వచ్చిన నాటినుండి నేటి వరకు బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నేటికీ రాజకీయ అవకాశాలు రాలేదు. అందులో ముఖ్యంగా ఎస్సీ సామాజిక వర్గానికి నియోజకవర్గంలో రాజకీయ అవకాశాలు లేవు.

అందువల్ల నియోజకవర్గంలో బలమైన సామాజిక వర్గం ఎస్సీ కాబట్టి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎస్సీలక సామాజిక న్యాయం పాటిస్తూ రాజీకయ అవకాశాలల్లో భాగంగా ఎస్సీ సామాజిక వర్గానికి ఎంపీపీ జడ్పీటీసీ స్థానాలు కేటాయించాలని విజ్ఞప్తి చేయుచు న్నాము.ఈ కార్యక్రమంలో పొట్ట మురళి, అంకూరి నర్సింహా, ఎర్ర కృష్ణ జాంభవ్, అందుగుల సైదులు,తేరా గోవర్ధన్,ఎర్ర బిక్షపతి,నల్ల చెన్నయ్య,చెట్టుపల్లి రాములు,నాగిళ్ళ ఆంజనేయులు,అంకూరి శివ, నవీన్, శంకర్, అంజి,తదితరులు పాల్గొన్నారు

# ఇందిమ్మ ఇల్లు అంటే గూడు మాత్రమే కాదు,పేద ప్రజల ఆత్మగౌరవం

**గ్రామ పంచాయతీ భవన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ, జూలై 16(వార్తా వేదిక సూర్య):**

డిండి (గుండ్లపల్లి) మండలంలోని సింగరాజుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని మరియు సీసీ రోడ్డును ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ డిండి మండలంలోని తవుక్లాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ గోదాం ను ప్రారంభించారు. డిండి మండలంలోని తవుక్లాపూర్ కొత్త తండా, పడమటి తండా, కళ్యా తండా గ్రామాలలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం డిండి మండలంలోని చెర్కుపల్లి ప్రకాష్ నగర్ లో సీసీ సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను గ్రామ ప్రజలందరికీ చేరే విధంగా కృషి చేస్తామన్నారు.

మొదటి విడతలో ఇండ్లు లేని నిరుపేదులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నామని, తదుపరి దశలవారీగా అందరికీ ఇండ్లు కల్పిస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగిందని,ఎవరికైనా అనర్హులకు ఇండ్లు మంజూరై నట్టు అనుమానం ఉంటే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. రైతులకు రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నలకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నా ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రజా ప్రభుత్వం అని అన్నారు.రైతాంగం సంతోషంగా ఉన్నప్పుడే రాష్ట్రము సుభిక్షంగా ఉంటుందని అన్నారు. ఎన్నికల ముందు



రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని అన్నారు. ఎదుల రిజర్వాయర్ ద్వారా డిండి రిజర్వాయర్ కి సాగునీరు తీసుకోవచ్చి ప్రతి సెంటు గుంటకు సాగు నీరు అందిస్తా. గ్రామాలలో గుంతలు పడిన రోడ్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించామని అన్నారు. సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతా లోపాలు లేకుండా పనులను అధికారులు పరిశీలిస్తారని చెప్పారు. ఇంకా కావాల్సిన రోడ్లను అధికారులతో సర్వే చేయించి, అవసరమైన కాలనీల్లో వెంటనే సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తామని చెప్పారు.

అనంతరం డిండి మండలంలోని సింగరాజు పల్లి, పడమటి తండా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## ప్రేమావతిపేట్‌లో బోనాల రాకపోకలకు అడ్డుగా ఉన్న గోడ తొలగింపు

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 16(వార్తా వేదిక సూర్య):** ప్రేమావతి పేట్ గ్రామ ప్రజల విన్నపాన్ని స్వీకరించిన గౌరవ శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ పెద్దమనసు చూపుతూ, యూనివర్సిటీ అధికారులతో చర్చించి, బోనాల పండుగ సమయంలో రాకపోకలకు అడ్డుగా ఉన్న గోడను తొలగింపజేశారు. ఈ గోడ తొలగింపుతో బోనాల పండుగ సందర్భంగా ఆడపడుచులు బోనాలు ఎత్తుకుని నిర్భందంగా వెళ్లే అవకాశం లభించింది. ఈ సందర్భంగా గ్రామ ఆడపడుచులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సమస్యను సానుకూలంగా పరిష్కరించడంలో సహకరించిన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ జానయ్య కి, రిజిస్ట్రార్ విద్యాసాగర్ కి కూడా గ్రామస్థుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ జై రామ్ సంఘం ప్రేమావతిపేట్ గ్రామ అధ్యక్షులు గోల్కొండ రాజు కుమార్, ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం, సభ్యులు రాజ్, చంద్రశేఖర్, ఆగపల్లి నర్సింహా, సుమన్, సుభాష్, ఉపేందర్, మైలార్‌దేవ్‌పల్లి అధ్యక్షులు నత్తి ధనుంజయ్, అనిల్ కుమార్, గౌతమ్, నవీన్, కె. కృష్ణ, రవి, దేవేందర్, అక్షయ్, సురేందర్, డి. సన్నీ, డి. కృష్ణ, బాబు, శ్రీను, రాజు, గడ్డం సతయ్య, జనార్ధన్, హరీష్, సునీల్, కుమార్, నరహరి, నాని తదితరులు పాల్గొన్నారు.

## ఆధునికతతో పాటు ఆచారాన్ని నిలిపిన ఆషాఢ ఉత్సవం

### సాంప్రదాయంతో సాగిన గోరింటాకు వేడుక - సాంఘిక స్ఫూర్తికి ఆదర్శం



**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 16(వార్తా వేదిక సూర్య):** ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్‌లోని ఓ వ్యక్తిగత నివాసంలో గోరింటాకు వేడుకలు సంప్రదాయబద్ధంగా, సాంస్కృతిక వేడుకల మేళవింపుతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ జి హెచ్ ఎం సి డిప్యూటీ కమిషనర్ రవికుమార్ , మరియు బీజేపీ సీనియర్ రాష్ట్ర నాయకురాలు, జనహిత వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకురాలు ఉమామహేశ్వరి రెడ్డి విచ్చేసి, తమ సందేశాన్ని అందించారు. అతిథులు మాట్లాడుతూ... ఇలాంటి సాంప్రదాయ వేడుకలు భారత సంస్కృతి గొప్పదనాన్ని చాటి చెబుతాయి. మహిళల అభివృద్ధి, ఆరోగ్యం, ఐక్యత కోసం గోరింటాకు వేడుకల వంటి కార్యక్రమాలు ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి అని అన్నారు. ఈ సందర్భంగా మహిళలు పరస్పరంగా గోరింటాకు వేసుకుంటూ, సాంప్రదాయ పాటలు పాడుతూ ఆనందంగా గడిపారు

## గవర్నమెంట్ స్కూల్లో అవేర్నెస్ ప్రోగ్రాం

**చెన్నూర్, జూలై 16(వార్తా వేదిక సూర్య):**
దేవపూర్ జెడ్ పి ఎస్ హెచ్ హై స్కూల్ లో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జ్ ముకేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. పిల్లలకి న్యాయమూర్తులు ముఖేష్, ఎలా చదవాలి ప్రతి ఒక్కరు ఎలా ముందుకు సాగాలి




ఇలాంటి రెప్పపాటు నిర్ణయాలు తీసుకోకూడదు, తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలికి భవిష్యత్తులో ఎదుర్కోవాల్సిన సమస్యల పట్ల ఆడపిల్లలు ఇలా ధైర్యంగా ఉంటూ ఆ సమస్య లకు పరిష్కారాన్ని తెలుసుకొని ధైర్యంగా ముందుకు నడవాలి, ప్రతి ఒక్కరు చదువులో ఉన్నష్ఠ స్థాయికి చేరుకోవాలి, ప్రతి ఒక్కరు భయపడకూడదు, ప్రతి ఒక్కరు కష్టాలను అధిగమిస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని చదువుతోపాటు చట్టం కూడా ప్రతి ఒక్కరికి తెలియాలని అనిచెప్పారు. తర్వాత పిల్లలకు అందరికి పెన్స్ బహుకరించారు. ఇందులో సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## శ్రీ ముత్యాలమ్మ దేవాలయం హుండీ లెక్కింపు

**చౌటుప్పల్, జూలై 16 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 14వ వార్డులో ఉన్న శ్రీ ముత్యాలమ్మ దేవాలయంలో బుధవారం దేవాలయ కమిటీ అధ్యక్షుడు సంద గళ్ళ సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో భక్తులు హుండీ ని విప్పి లెక్కించారు. దేవాలయం హుండీ ఆదాయం రూ. 79,896 లు వచ్చినట్లుగా దేవాలయ కమిటీ అధ్యక్షుడు సతీష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు టి లింగస్వామి, సిహెచ్ శివ నాగరాజు, సాయి ప్రణయ్, లక్ష్మమ్మ, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.









## పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

### స్కాలర్షిప్పు రాక అంధకారంలో విద్యార్థుల భవిష్యత్తు
### ఫీజులతో సంబంధం లేకుండా సర్టిఫికెట్లు ఇవ్వాలి
### చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి
### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు

**చౌటుప్పల్, జూలై 16 (వార్త వేదిక సూర్య):**
విద్యారంగంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని స్కాలర్షిప్‌లతో సంబంధం లేకుండా సర్టిఫికెట్లు ఇవ్వాలని, చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీని నెరవేర్చాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు అన్నారు.. బుధవారం రోజున చౌటుప్పల్ పట్టణంలోని నలంద డిగ్రీ కళాశాలలో స్వాగతం సభలు నిర్వహించి, కళాశాల కమిటీ వేయడం జరిగింది, అనంతరం విద్యార్థులతోటి సమస్యలు తెలుసుకుంటూ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కారానికై విద్యా రంగంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ,తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్లో ఉన్న 8150 కోట్ల పైగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, విద్యార్థులు నుండి పెండింగ్ ఫీజులను బలవంతపు వసూళ్లు చేస్తున్నారు. అయినా ప్రభుత్వం స్పందించడం లేదు. కాంగ్రెస్ గత పాలకుల నిర్లక్ష్యంను విమర్శించి వారు అధికారంలోకి వస్తే ఫీజు రీయంబర్స్ మెంట్స్ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిందని ఈ పథకాన్ని మరింత పటిష్టమైన పథకంగా రూపొందించి బకాయిలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్ళాలంటే సర్టిఫికేట్స్ కోసం కాలేజీలు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని కళాశాలలు కూడా ముక్కు పిండి మరి వసూళ్లు చేస్తున్నారు, అదేవిధంగా చౌటుప్పల్లో ప్రభుత్వం కళాశాల ఎన్నికల హామీగానే మిగిలిపోయిందని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక ప్రవేట్ వైపు చూస్తున్నారని, చదువుకు దూరమైతున్నారని హైదరాబాద్ అతి దగ్గరలో ఉన్న చౌటుప్పల్ కి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయకపోతే స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు శ్రావణ్,మండల ఉపాధ్యక్షులు వరుణ్, మండల కమిటీ సభ్యులు కిషోర్, సృజన,
నూతన కళాశాల కమిటీ అధ్యక్షులుగా కార్యదర్శులుగా మాధురి, సృజన,శ్రీవాణి, కృష్ణ నూతన బాయ్స్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పవన్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.







## ఆశ్రమ పాఠశాలను అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, జూలై 16(వార్తా వేదిక సూర్య):**
దేవరకొండ మండలంలోని ముదిగొండ కమలాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను ఆర్డీఓ రమణా రెడ్డి గారితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హాస్టల్ మరియు పాఠశాల పరిసరాలు,తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు.
పాఠశాల పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించాలని, పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని, వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి, ఎంపిడిఓ డానియల్, సిఐ నరసింహులు,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్ర అభివృద్ధికై పోరాడతాం: సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్

**చెన్నూరు, జూలై 16. (వార్త వేదిక సూర్య) :**
జిల్లా సమగ్ర అభివృద్ధికై ప్రజల పక్షాన నిలిచి నిరంతరం పోరాటం చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పేర్కొన్నారు. బుధవారం రోజున సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు బడికెల మధునయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి చెన్నూరు నియోజకవర్గ కార్యదర్శి మిట్టపల్లి పౌలుతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ, చెన్నూరు నుండి ఎమ్మెల్యేగా గెలిచి నేడు రాష్ట్ర మంత్రిగా భాధ్యతలు నిర్వర్తిస్తున్న గడ్డం వివేక్




వెంకటస్వామి ఎన్నికల వేళ 40వేల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి మర్చిపోయారని, ఇప్పటికైనా ఆయన జిల్లాలో భూగర్భ గనులను అభివృద్ధి చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించి హామీ నెరవేర్చుకోవాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మిస్తామని ప్రజలకు హామీ ఇచ్చిందని గుర్తు చేస్తూ ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరగతిన పూర్తి చేసి జిల్లాలోని పంట పొలాలకు నీరందించాలని రామడుగు లక్ష్మణ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చెన్నూరు మండల కార్యదర్శి నెన్నెల సమ్మయ్య, సుంకరి చందు, సూత్రం నారాయణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థుల సమస్యలు పరిష్కారించాలి: జార్జిరెడ్డి పిడిఎస్‌యు

**నల్లగొండ,జూలై 16(వార్తా వేదిక సూర్య):**
ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు మెరుగు పరచాలని, నిబంధనలు పాటించని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా (జార్జి రెడ్డి పిడిఎస్ యు) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జార్జిరెడ్డి పి డి ఎస్ యు నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డుపల్లి కళాచారి కుందారపు రాకేష్ మాటాడుతూ..తెలంగాణలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం ఐనా కానీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు నిబంధనలు పాటించడం లేదని అన్నారు. నిబంధనలు పాటించని ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నూతన విద్యా సంవత్సరంలో అయినా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తి స్థాయిలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్,



కార్పోరేట్ జూనియర్ కాలేజీలు అనుమతులు లేకుండా వేరు వేరు బిల్డింగులలో క్లాసులు నిర్వహిస్తున్నారనీ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో త్రాగు నీరు కోసం మినరల్ వాటర్ వసతి, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు వంటి కనీస వసతులు కల్పించాలని అన్నారు.

సైన్స్ కోర్సు విద్యార్థులు అవసరాలకు తగిన విధంగా ప్రాక్టికల్స్ కోసం కెమికల్స్‌ను పూర్తి స్థాయిలో అదుబాటులో ఉంచాలని అన్నారు. ఒకేషనల్ కోర్సు విద్యార్థుల విద్యా అవసరాలకి తగిన



విధంగా వర్క్ షాప్స్ వసతి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల అన్ని రకాల సమస్యలు సకాలంలో పరిష్కరించడానికి జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు దృష్టికేంద్రీకరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థి పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పి డి ఎస్ యు జిల్లా కమిటీ నాయకులు మహేష్, మధుసూదన్ రెడ్డి, కిట్టు,దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## కంసాన్‌పల్లి గ్రామ సర్పంచ్ పదవికి ఎస్సీ రిజర్వేషన్ కల్పించండి


**నారాయణపేట/వార్తా వేధిక సూర్య:**
నారాయణపేట జిల్లా, దామరగిద్ద మండలం, కంసాన్ పల్లి గ్రామానికి ఈసారైనా వచ్చే గ్రామపంచాయతీ ఎలక్షన్లో సర్పంచి పదవికిఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ చక్రవర్తి , ఎమ్ ఆర్ పి ఎస్ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవికుమార్ మరియు దళిత





సంఘం జిల్లా నాయకులు గజలప్ప, లాలు, రమేష్, పి బాలప్ప ఏం అర్ పి ఎస్ కాశప్ప,వై బాలు , కాంగ్రెస్ నాయకులు గవినొల్ల రాజు మాట్లాడుతూ మన స్వతంత్ర భారతదేశంలో పరిపాలన సౌలభ్యం మరియు దేశ అభివృద్ధి కొరకు 1950 జనవరి 26 న ప్రపంచంలోనే గొప్పదైన అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని ఏర్పాటుచేసి అమలుచేసుకొని మారుమూల గ్రామాల అభివృద్ధి కొరకు 1959లో గ్రామపంచాయతీ చట్టం అమలు జరిగినప్పటి నుండి మా గ్రామానికి సర్పంచ్ పదవికి ఎస్సి రిజర్వేషన్ ఒక్కసారి కూడా అమలు కాలేదు, ప్రస్తుతం మా గ్రామంలో 12 వార్డులు ఉన్నాయి ఎలక్షన్ జరిగిన ప్రతిసారి ఒక వార్డుకు మాత్రమే ఎస్సి రిజర్వేషన్ కల్పిస్తున్నారు అందువల్ల మా ఎస్సీ సామాజిక వర్గం అభివృద్ధికి నోచుకోలేక పోతుంది, మా గ్రామ ఓటరు జాబితా ప్రకారం మొత్తం (2553) ఓటర్లలో దాదాపు 400 ఎస్సి ఓటర్లము ఉన్నాము. కావున భారత రాజ్యాంగ చట్టం ఆర్టికల్ 243 D ప్రకారం రాబోవు ఎలక్షన్ లో సర్పంచ్ పదవికి మరియు మూడు వార్డు మెంబర్లకి ఎస్సి రిజర్వేషన్ అమలు చేసి మా గ్రామంలో మేము కూడా పరిపాలనలో పాలుపంచుకునే విధంగా, మా గ్రామాన్ని పరిపాలించే అవకాశం మాకు కూడా ఒక్కసారి కల్పించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్యదర్శి, ఏం అర్ ఓ , ఎంపీ డి వో, డిపివో మరియు కలెక్టర్‌కి వినతి పత్రం అందజేస్తూ కంసాన్పల్లి గ్రామ ఎస్సీ సామాజిక వర్గానికి పరిపాలన అవకాశం కల్పించి వారి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్కును అందజేసిన తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్

**తుర్కపల్లి, జూలై 16 (వార్త వేదిక సూర్య):** ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) నుండి తెలంగాణ రాష్ట్ర సమాచార (RTI) కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి సహాకారంతో మంజూరైన సీఎం ఆర్ ఎఫ్ చెక్కును తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ బుదవారం నాడు తుర్కపల్లి మండల కేంద్రంలో లబ్దిదారునికి అందజేశారు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేట్ ఆసుపత్రిలో వైద్యం పొంది కోలుకున్న యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని బిల్యా నాయక్ తండా గ్రామ పంచాయితీకి చెందిన భూక్యా రమేష్ నాయక్ కు మంజూరైన 60,000 వేల రూపాయల చెక్కును అయోధ్యన్న సహాకారంతో అందజేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోట సురేష్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,బండారి శ్రీను,పిడుగు రమేష్ తదితరులు ఉన్నారు.





## ‘ఆంధ్ర కింగ్ తాలూకా’ లిరిసిస్ట్‌గా మారిన
# రామ్ పోతినేని

ఉస్తాద్ రామ్ పోతినేని యూనిక్ ఎంటర్‌టైనర్ ఆంధ్ర కింగ్ తాలూకాతో అలరించబోతున్నారు. ఇందులో రామ్ సినిమా అంటే పిచ్చి ఇష్టం వున్న కుర్రాడిగా కనిపించబోతున్నారు. మహేష్ బాబు పి దర్శకత్వంలో, ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం హైదరాబాద్‌లో చివరి షూటింగ్ షెడ్యూల్‌లో ఉంది. టాలెంటెడ్ మ్యూజిక్ డ్యూయో వివేక్%-%మెర్విన్ “ఆంధ్రా కింగ్ తాలూకా” కోసం అదిరిపోయే ఆల్బమ్ కంపోజ్ చేశారు. ఈ ఆల్బమ్ నుంచి ఫస్ట్ సింగిల్ జూలై 18న రిలీజ్ కానుంది. ఈ మెలోడియస్ ట్రాక్‌ని రాక్‌స్టార్ అనిరుధ్ రావిచందర్ పాడడం విశేషం. అనిరుధ్ పాడిన చాలా పాటలు చార్ట్‌బస్టర్స్ హిట్ కావడంతో ఈ పాటపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇంకొక స్పెషల్ సర్‌ప్రైజ్ ఏంటంటే.. ఈ పాటకి లిరిక్స్ రామ్ పోతినేని రాశారు. లిరిసిస్ట్‌గా ఇది అతని తొలి సాంగ్. మంచి ఎమోషనల్ లిరిక్స్, అనిరుధ్ వాయిస్, బ్యూటీఫుల్ లొకేషన్స్.. అన్నీ కలసి ఈ పాట అందరినీ అద్భుతంగా అలరించబోతోంది. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుండగా, కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తున్నారు. రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, విటివి గణేష్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## 30 రోజుల్లో బాక్సాఫీస్ విధ్వంసం చేయబోతోన్న ‘వార్ 2’

బ్లాక్‌బస్టర్ వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్ నుంచి రానున్న ‘వార్ 2’ గురించి ప్రస్తుతం దేశమంతా ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఈ యాక్షన్ ఓరియెంటెడ్ స్పై డ్రామాని యష్ రాజ్ ఫిల్మ్స్ గ్రాండ్‌గా నిర్మించిందది. ఈ ‘వార్ 2’ చిత్రం మరో ముప్పై రోజుల్లో బాక్సాఫీస్ వద్ద విధ్వంసం సృష్టించేందుకు రానుంది. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్, కియారా అద్వానీ నటించిన సంగతి తెలిసిందే. ఈ హై-ఆక్టేన్ స్పై థ్రిల్లర్ ఆగస్టు 14న తెరపైకి గ్రాండ్‌గా రానుంది.

‘వార్ 2’ ముప్పై రోజుల్లో రానుందని తెలిసేలా మేకర్లు తాజాగా ఓ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో ప్రధాన పాత్రల్ని చూపించిన తీరు ఆకట్టుకుంటోంది. ఈ త్రయానికి చిత్రంలో ఉన్న ఇంపార్టెన్స్ చూపించేలా ఈ పోస్టర్‌ను డిజైన్ చేశారు. ఈ కొత్త పోస్టర్ అభిమానులలో ఉత్సాహాన్ని పెంచేసింది. హిందీ, తెలుగు, తమిళ భాషలలో విడుదల కానున్న ‘వార్ 2’ ఈ సంవత్సరంలోనే బిగ్గెస్ట్ రిలీజ్‌గా రికార్డులు క్రియేట్ చేయబోతోంది.





## “ది గర్ల్ ఫ్రెండ్” ‘నదివే...’ లిరికల్ సాంగ్

నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా “ది గర్ల్ ఫ్రెండ్”. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. “ది గర్ల్ ఫ్రెండ్” సినిమా నుంచి ‘నదివే...’ లిరికల్ సాంగ్ ను హిందీతో పాటు తమిళ, తెలుగు, కన్నడ, మలయాళం..ఐదు భాషల్లో రిలీజ్ చేశారు. ‘నదివే...’ పాటను బ్యూటిఫుల్ మెలొడీగా కంపోజ్ చేసి పాడారు మ్యూజిక్ డైరెక్టర్ హేషమ్ అబ్దుల్ వాహబ్. రాకేందు మౌళి లిరిక్స్ అందించారు. ‘నదివే నువ్వు నదివే, నీ మార్పే రానుంది వినవే. నదివే నువ్వు నదివే..నీకే నువ్వియాలి విలువే..సిలువ బరువేమోయక, సులువు భవితే లేదుగా, వెన్నెల వలదను కలువే నువ్వుగా..నదివే నువ్వు నదివే..’ అంటూ ప్రేయసి ప్రత్యేకతను పొగుడుతూ పొయెటిక్‌గా సాగుతుందీ పాట.

## హాట్‌కేక్‌లా అమ్ముడైన మై బేబి పంపిణీ హక్కులు

తమిళంలో ఘన విజయం సాధించిన ‘డీఎన్ఏ’ సినిమా తెలుగులో ‘మై బేబి’ పేరుతో విడుదలకు సిద్ధమైంది. ఈ సినిమా పంపిణీ హక్కులు హాట్‌కేక్‌ల్లా అమ్ముడవడంతో 350 కు పైగా థియేటర్లలో గ్రాండ్ రిలీజ్‌కు రంగం సిద్ధమైంది. ఈ ఎమోషనల్ డ్రామాను నెల్సన్ వెంకట్ దర్శకత్వం వహించారు. నిమిషా సజయన్, అథర్వ మురళి కీలక పాత్రల్లో నటించారు. నిర్మాత సురేష్ కొండేటి... ఎస్‌కె పిక్చర్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. ‘ప్రేమిస్తే’, ‘జర్నీ’, ‘షాపింగ్ మాల్’, ‘పిజ్జా’ వంటి విజయవంతమైన అనువాద చిత్రాలను అందించిన సురేష్ కొండేటి.. సినిమాతో



మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి సిద్ధమయ్యారు.

ఈ చిత్రం యూ/ఏ సర్టిఫికెట్‌తో సెన్సార్ ప్రక్రియను పూర్తి చేసుకుంది. జూలై 18న 350 కు పైగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. మరోవైపు ఈ సినిమా పంపిణీ హక్కులు వివిధ ప్రాంతాల్లో హాట్‌కేక్‌ల్లా అమ్ముడయ్యాయి. నైజాంలో గ్లోబల్ సినిమాస్-ఏషియన్ సునీల్, వైజాగ్‌లో గాయత్రిదేవి ఫిలిమ్స్- సతీష్, ఈస్ట్ గోదావరిలో ఆదిత్య సినిమాస్-హెచ్. నాగి సత్యనారాయణ, వెస్ట్ గోదావరిలో వెంకటేశ్వర ఫిలిమ్స్-కృష్ణారెడ్డి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కృష్ణ ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్-శ్రీనివాసరావు, నెల్లూరు జిల్లాలో వెంకటేశ్వర ఫిలిమ్స్-కృష్ణారెడ్డి, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో గురు రాఘవేంద్ర ఫిలిమ్స్-శోభన్, చిత్తూరు, కడప జిల్లాల్లో ధనలక్ష్మి ఫిలిమ్స్-డి. సుభాష్ చంద్ర నాయుడు హక్కులను సొంతం చేసుకున్నారు.

## స్పోర్ట్స్ | SPORTS

# జడేజా బ్యాటింగ్ అద్భుతం

**- చతేశ్వర్ పుజారా**

లార్డ్స్ టెస్ట్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ పోరాడినా 22 పరుగుల తేడాతో ఓటమి తప్పలేదు. ఈ ఓటమి తర్వాత ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా బ్యాటింగ్ గురించి అంతటా చర్చ జరుగుతోంది. స్టార్ ఆల్ రౌండర్ జడేజా మూడో టెస్టు మ్యాచ్‌లోని 2 ఇన్నింగ్స్‌లలో అర్ధ సెంచరీలు సాధించాడు. కానీ కీలకమైన చివరి నిమిషాలలో భారీ షాట్లు ఆడటానికి ఆసక్తి చూపలేదు. దీనిపై మాజీ కోచ్ అనిల్ కుంబ్లే, మాజీ క్రికెటర్లు సునీల్ గవాస్కర్, సౌరవ్ గంగూలీ వంటి దిగ్గజాలు జడేజా ఆటతీరుపై ప్రశ్నించారు. జడేజా కొంచెం రిస్క్ తీసుకోకూడదా అని ప్రశ్నలు లేవనెత్తారు. హీరోచితంగా పోరాడినా మనకు అనుకూల ఫలితం రాకపోవడంతో జడేజాపై విమర్శలు, ప్రశ్నలకు చతేశ్వర్ పుజారా సమాధానం ఇచ్చాడు. జడేజా తన సంపూర్ణ మద్దతు ప్రకటించాడు. పిచ్ పరిస్థితి, మ్యాచ్ లో భారత కండీషన్ బట్టి జడేజా ఎలా బ్యాటింగ్ చేశాడని స్పష్టం చేశాడు. ఆ సమయంలో పరిస్థితికి తగ్గట్లుగా ఆడినా, జడేజా వేగంగా ఆడలేకపోయాడు. అసలే బంతి మెత్తబడింది. పిచ్ కూడా నెమ్మదిగా ఉంది. పైగా, అతనితో మరో ఎండ్ లో టెయిలెండర్లు బ్యాటింగ్ చేస్తున్నారు. అలాంటి పరిస్థితిలో, తక్కువ టార్గెట్ కావడంతో ఇంగ్లాండ్ బౌలర్ల సహనాన్ని పరీక్షిస్తూ బ్యాటింగ్ చేశాడు. వీలు చిక్కినప్పుడు ఓవర్ కు ఓసారి స్ట్రైక్ రొటేట్ చేస్తూ బౌలర్లు తక్కువ బంతులు స్ట్రైకింగ్ తీసుకునేలా బ్యాటింగ్ ఆడాడు. అవకాశం వచ్చినప్పుడు వేగంగా ఆడాలని జడేజా భావించి ఉంటాడు. అతను పరిస్థితులను అర్థం చేసుకుని తెలివిగా బ్యాటింగ్ చేశాడని’ అన్నారు. మిడాఫ్, కవర్స్ మధ్య ఖచ్చితంగా ఎక్కువ స్పేస్ ఉందని, ఆ వైపు జడేజా బంతిని తరలించాలని చూసే ఛాన్స్ ఉందని పుజారా అంగీకరించాడు. వాస్తవానికి ఇంగ్లాండ్ బౌలర్లు ఆ లెంగ్త్‌లో బౌలింగ్ చేయలేదని, దానివల్ల జడేజాకు ఆ దిశగా ఆ షాట్ ఆడటానికి వీలు కాలేదని అన్నాడు. బంతి మెత్తబడినప్పుడు అలా ఆడటం కూడా ఈజీ కాదు. జడేజా టెక్నిక్ ఇప్పుడు గతంలో కంటే మెరుగైంది. అతను ఇప్పుడు స్పిన్‌ను మాత్రమే కాకుండా, ఫాస్ట్ బౌలర్లను సైతం సమర్థవంతంగా ఎదుర్కొని బ్యాటింగ్ చేస్తున్నాడని జడేజాపై ప్రశంసలు కురిపించాడు. రవీంద్ర జడేజా





తాజాగా టెస్ట్ సిరీస్‌లో ఇప్పటివరకు 6 ఇన్నింగ్స్‌లలో 109 సగటుతో ఏకంగా 327 పరుగులు చేశాడు. జడేజా వరుసగా 4 టెస్ట్ ఇన్నింగ్స్‌లలో హాఫ్ సెంచరీలు చేశాడు. తన కెరీర్‌లోనే బెస్ట్ ఫామ్‌లో ఉన్నాడని ఇది నిరూపిస్తుంది. అది కూడా ఇంగ్లాండ్ గడ్డమీద స్టార్ బ్యాటర్లకు మాత్రమే సాధ్యమయ్యే రికార్డు ఇదిసిరీస్‌లో చివరి టెస్ట్ మాంచెస్టర్ వేదికగా రవీంద్ర జడేజా నుండి మరో మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనను భారత అభిమానులు ఆశిస్తున్నారు. స్టార్ బ్యాటర్లతో పోటీ పడి ఆల్ రౌండర్ జడేజా పరుగులు సాధిస్తున్నాడు.

## రోహిత్, కోహ్లీ ఉంటే మూడో టెస్టులో ఇండియా గెలిచేదేమో!

### బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వ్యాఖ్యా

దిగ్గజ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత యువ టీమిండియా.. తొలిసారిగా ఇంగ్లాండ్ పర్యటన చేస్తూ, ఆకట్టుకుంటుంది. ఐదు టెస్టుల సిరీస్ లో తొలి మూడు మ్యాచ్ లు ముగిసేసరికి 1-2తో వెనుకంజలో నిలిచినా, ఇప్పటివరకు జరిగిన ఈ టెస్టుల్లో మన టీమే పైచేయి సాధించింది. మ్యాచ్ లో చాలా భాగం వరకు ఆధిపత్యం ప్రదర్శించింది. ఇక మూడో టెస్టులో అనుభవం లేక పోవడం వల్ల టీమిండియాకు ఓటమి పాలైందని పేర్కొంటున్నారు చాలామంది. ముఖ్యంగా రోహిత్, కోహ్లీ ఉంటే కథ వేరుగా ఉండేదని, ఈ మ్యాచ్ లో కచ్చితంగా విజయం సాధించేవారమని భారత అభిమానులు చర్చ జరుపుతున్నారు. తాజాగా దీనిపై బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వ్యాఖ్యానించారు. రోహిత్, కోహ్లీ రిటైర్మెంట్ పై ప్రకటన చేశారు.

మూడో టెస్టులో ఈ దిగ్గజాలు ఉంటే బాగుండేదని, కచ్చితంగా గెలిచే వారమనే వ్యాఖ్యలతో శుక్లా ఏకీభవించారు. అయితే వారి రిటైర్మెంట్ నిర్ణయం వెనకాల బీసీసీఐ పాత్ర ఏమీ లేదని పునరుద్ఘాటించారు. రిటైర్మెంట్ అనేది సొంత నిర్ణయమని, దీనిపై బోర్డు కలగ జేసుకోలేదని పేర్కొన్నారు. ఏ ఆటగాడిని కూడా రిటైరవ్వాలని బోర్డు ఆదేశించ జాలబోదని తెలిపారు. గతేడాది టీ20 ప్రపంచకప్ గెలిచాక రోకో ద్వయం.. పొట్టి ఫార్మాట్ కు టాటా చెప్పారు. అలాగే ఈ ఏడాది ఆస్ట్రేలియా పర్యటన తర్వాత సడెన్ గా ముందు రోహిత్, ఆ తర్వాత కోహ్లీ టెస్టులకు వీడ్కోలు పలికారు. అయితే వన్డేలకు మాత్రం అందుబాటులో ఉంటామని వెల్లడించారు. ఈ దిగ్గజాలు వన్డేలకు అందుబాటులో ఉండటం మంచి పరిణామమని శుక్లా పేర్కొన్నారు. ఇక ఈ పర్యటనకి ముందు జట్టులో తన స్థానంపై ఎదురైన ప్రశ్నలకు గిల్ అద్భుతంగా సమాధామనిచ్చాడని శుక్లా పేర్కొన్నారు. ఒక డబుల్ సెంచరీ, రెండు



సెంచరీలతో సిరీస్ లో టాప్ స్కోరర్ గా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. ఆటగాడిగానే కాకుండా కెప్టెన్‌గా కూడా గిల్ ఆకట్టుకున్నాడని ప్రశంసించారు. ఇక ఈ సిరీస్ లో అత్యధిక పరుగులు చేసిన గిల్.. ఇంగ్లాండ్‌లో ఒక సిరీస్ లో అత్యధిక రన్స్ చేసిన భారత బ్యాటర్ గా రికార్డులకెక్కాడు. మరోవైపు నాలుగో టెస్టులో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాను ఆడించాలని మాజీ కోచ్ అనిల్ కుంబ్లే పేర్కొన్నాడు. నాలుగో టెస్టుకు ఇంకా వారం రోజులకుపైగా వ్యవధి ఉండటంతో బుమ్రాను ఆడిస్తే బాగుంటుందని, బుమ్రా లేకపోతే, జట్టు ఓడిపోయే ప్రమాదముందని తెలిపాడు. నాలుగో టెస్టులో భారత్ ఓడితే సిరీస్ ఫలితం తేలి పోతుందని, అందుకే బుమ్రాను ఆడించాలని సూచించాడు. నిజానికి ఈ సిరీస్ కంటే ముందే, వర్క్ లోడ్ మేనేజ్మెంట్ లో భాగంగా కేవలం మూడు టెస్టులు మాత్రమే జస్ ప్రీత్ బుమ్రా ఆడతాడని హెడ్ కోచ్ గౌతం గంభీర్ ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఈనెల 23 నుంచి మాంచెస్టర్ లో నాలుటో టెస్టు ప్రారంభం కానుంది.

## చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ

టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. ఇప్పటికే టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ఇచ్చినా, తాజాగా ఐసీసీ విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో సత్తా చాటాడు. ఐసీసీ ఆల్‌టైమ్ టీ20 ర్యాంకింగ్స్‌ను బుధవారం అప్డేట్ చేసింది. విరాట్ టీ20 రేటింగ్స్‌ను ఐసీసీ 897 రేటింగ్ పాయింట్స్ నుంచి 909కి పెంచింది. దీంతో విరాట్ అరుదైన ఘనత సాధించాడు. విరాట్ కెరీర్‌లో టెస్టుల్లో 937, వన్డేల్లో 911 అత్యుత్తమ రేటింగ్స్. తాజాగా టీ 20 ఫార్మాట్‌లోనూ 900 మార్క్ క్రాస్ అయ్యాడు. దీంతో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో మురీడు ఫార్మాట్‌లోనూ 900o రేటింగ్స్ సాధించిన భారత ఏకైక ప్లేయర్‌గా విరాట్ కోహ్లీ రికార్డు సృష్టించాడు. ఇక ఆల్‌టైమ్ టీ20 ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్ ప్లేయర్ డేవిడ్ మలన్ 919 రేటింగ్ పాయింట్లతో టాప్‌లో కొనసాగుతున్నాడు. ఆ తర్వాత స్థానాల్లో 909 రేటింగ్స్‌తో విరాట్, సూర్యకుమార్ యాదవ్ ఉన్నారు. కాగా, 2024 వరల్డ్ కప్ ఫైనల్ తర్వాత విరాట్ కోహ్లీ పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. కెరీర్‌లో 125 టీ20 మ్యాచ్‌ల్లో 137.04 స్ట్రైక్‌రేట్‌తో 4,188 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 38 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే విరాట్ గతంలో 2017, 2018లో ఐసీసీ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు ఎంపికయ్యాడు. ఇక ఐసీసీ బుధవారం రిలీజ్ చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్ (888) మళ్లీ టాప్ ప్లేస్‌కు చేరుకున్నాడు. టీమ్ఇండియా యంగ్ ప్లేయర్లు



యశస్వి జైస్వాల్ (801 రేటింగ్స్) ఒక స్థానం కోల్పోయి ఐదో ప్లేస్‌లో కొనసాగుతున్నాడు. పంత్ (779 రేటింగ్స్) 8వ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (765 రేటింగ్స్) 9వ ప్లేస్‌ల్లో ఉన్నారు. మరోవైపు, బౌలింగ్ విభాగంలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా 901 రేటింగ్స్‌తో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. రెండో స్థానంలో ఉన్న కగిసో రబాడ (851 రేటింగ్స్) బుమ్రాకు మధ్య 50 పాయింట్ల తేడా ఉంది. వెస్టిండీస్‌తో జరిగిన పింక్ బాల్ టెస్టులో హ్యాట్రిక్ సహా ఆరు వికెట్లు తీసిన ఆసీస్ పేసర్ స్కాట్ బోలాండ్ ఆరు స్థానాలు ఎగబాకాడు. ఈ క్రమంలో బోలాండ్ ఆరో స్థానంలో నిలిచి కెరీర్‌లో బెస్ట్ ర్యాంకు అందుకున్నాడు. ఆస్ట్రేలియా బౌలర్లు పాట్ కమిన్స్ (3వ), హేజిల్‌వుడ్ (4వ), నాథన్ లైయన్ (8వ), మిచెల్ స్టార్క్ (10వ) స్థానాల్లో కొనసాగుతున్నారు.


Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**